RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 310 వెల - రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

మంగళవారం 28, మార్చి 2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



## రాహుల్‌జీ ఇల్లు ఖాళీ చేయండి

**నోటీసులు ఇచ్చిన హౌజింగ్ ప్యానెల్**

**న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు):** రాహుల్‌పై ఎంపీగా అనర్హత వేటు పడిన.. రెండు రోజుల్లోనే కేంద్ర ప్రభుత్వం మరో నిర్ణయం తీసుకుంది. తీసుకోవటం దేశ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వయనాడ్ నియోజకవర్గం ఎంపీగా ఉన్నప్పుడు రాహుల్ గాంధీకి కేటాయించిన ఇంటిని ఖాళీ చేయా లంటూ లోక్ సభ హౌసింగ్ ప్యానెల్ నోటీసులు

మిగతా... 2లో



## కవిత అభ్యర్థనపై సుప్రీం తిరస్కరణ





- నళినీ చిదంబరం కేసుతో లింక్
- విచారణ మూడు వారాలు వాయిదా

**న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు):** ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టులో షాక్ తగిలింది. ఈడీ తనను అరెస్ట్ చేయొద్దన్న కవిత అభ్యర్థనను సుప్రీం కోర్టు తిరస్కరించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది.

మిగతా... 2లో

## అదానీ వ్యవహారంపై జెపిసికి డిమాండ్

- పార్లమెంటులో విపక్ష ఎంపిల ఆందోళన
- నల్ల చొక్కలాతో ఎంపిల నిరసన
- ఉభయసభలు వాయిదా

**న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు):** అదానీ వ్యవహారంలో జెపిసి వేయాలని, కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు రాహుల్ గాంధీపై అనర్హత వేటు

మిగతా... 2లో



## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

- సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్,మార్చి27(ప్రజామంటలు):** విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజెన్లు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం



వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఎం కేసీఆర్ కు బీజేపీ తెలంగాణ చీఫ్ బండి సంజయ్ లేఖ రాశారు. రాష్ట్రంలో దాదాపు 23వేల మందికి పైగా ఉన్న వీరి సమస్యల పట్ల ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదంటూ లేఖలో బండి సంజయ్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో

మిగతా... 2లో



# సిఎం కెసిఆర్‌నే?... బ్రోకర్ అంటావా..!?


- దోస్త్ కోసం మోడీ బ్రోకరిజం చేయలేదా
- అయినా మేం మోడీని బ్రోకర్ అని అన్నామా
- ఎమ్మెల్యేను కొనుగోలు చేసింది నిజం కాదా
- బండి సంజయ్, రేవంత్‌లు సన్నాసులు
- సిరిసిల్ల పర్యటనలో ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్

**రాజన్నసిరిసల్ల,మార్చి27(ప్రజామంటలు):** బ్రోకరిజం చేసిందది..చేస్తున్నదే బిజెపి నేతలని మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదానీకి అన్నీ చేస్తున్న మోడీని మేం బ్రోకర్ అని అన్నామా..మాకు సంస్కారం ఉంది... అలా అని అనేమని చురకులు అంటించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్ ఓ బ్రోకర్ అని మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎమ్మెల్యేలను కొనాలని చూసినోడిని ఏమనాలి? అని ప్రశ్నించారు. ఎంపీలు బండి సంజయ్, రేవంత్ రెడ్డి ఒక్క పరీక్ష అయినా రాశారా? అని ప్రశ్నించారు. తానే పేపర్లు అమ్ముకుని బతుకుతున్నానా అని మండిపడ్డారు. బీజేపీ, కాంగ్రెస్‌లకు ఇజ్జత్, మానం ఉందా అని నిలదీశారు. గుజరాత్‌కు చెప్పులు మోస్తున్నావా సంజయ్ అని ప్రశ్నించారు. దోస్త్ ఆదానీ కోసం మోదీ బొగ్గు, విమానాలు రాసి ఇస్తున్నారని ఆరోపించారు. ప్రధాని మోదీ, పారిశ్రామికవేత్త అదానీలే డబుల్ ఇంజిన్లు అని కేటీఆర్ విమర్శించారు. అలా అని మేము మోడీని బ్రోకర్ అన్నామా..మీకు సంస్కారం లేకున్నా మాకు లేదని అన్నారు. రాజన్న సిరిసిల్లా జిల్లాలో జరిగిన అత్మీయ సమ్మేళనంలో మంత్రి పాల్గొన్నారు. ముఖ్యమంత్రిని పట్టుకుని బ్రోకర్ అంటావా? అని అడగండి. నీ ప్రధాని.. అదానీకి బ్రోకర్ అని మేము అనలేమా? నేను సిరిసిల్లకు ఎన్నో విద్యా సంస్థలను తెచ్చాను. నువ్వు తెచ్చిన ఓ చిన్న బడిని చూపెట్టు సంజయ్‘ అని కేటీఆర్ సవాల్ విసిరారు. సభలో ఓ పేపర్‌లో వచ్చిన బండి సంజయ్ వార్తను కేటీఆర్ చదివారు. డైలాగులు కొట్టడం ఈజీనే కానీ పని చేయడమే కష్టమని అన్నారు. సీఎం కేసీఆర్ పై బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారని అలా మాట్లాడే సంస్కారం తనకు లేదన్నారు. తాను పేపర్ లీక్ చేసి బతుకుతున్నానా అని ప్రశ్నించారు. ఇక ప్రధానీ మోడీపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ పుట్టుక గురించి

మిగతా... 2లో

## నడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు

- వేసవి సెలవుల్లో సామన్య భక్తులకు ప్రాధాన్యం
- సిఫారసు లేఖలపై నియంత్రణ
- రోజుకు 10వేల టోకెన్లు జారీచేస్తాం
- మీడియాకు వివరించిన టిటిడి చైర్మన్ వైవి



**తిరుమల,మార్చి27(ప్రజామంటలు):** వేసవి సెలవుల నేపథ్యంలో భక్తుల రద్దీని దష్టిలో పెట్టుకొని పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. సోమవారం తిరుమలలో

మిగతా... 2లో

### దేశంలో మళ్లీ ఆందోళనకరంగా కరోనా వ్యాప్తి

- క్రమంగా పెరుగుతున్న కేసుల సంఖ్య

**న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు):** దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మళ్లీ ఆందోళన కలిగిస్తోంది. అదుపులోనే ఉందనుకున్న మహమ్మారి మరోసారి కోరలు చాస్తోంది. గత కొన్ని రోజులుగా

మిగతా... 2లో



## దేశంలో ఆందోళనకరంగా గుండెపోట్లు

- చిన్న వయసులోనే ప్రాణాలు కోల్పోతున్న యువత
- సిపిఆర్ చేస్తే తోణం బతికే ఛాన్స్
- సంగారెడ్డి శిక్షణా కార్యక్రమంలో మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి, మార్చి 27 (ప్రజామంటలు):** దేశంలో రోజు రోజుకు సడెన్ గుండెపోటుతో చని పోతున్న వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోం దని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. చిన్న వయసులో కూడా వీటి సంఖ్య పెరుగుతుందని అన్నారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా రోజుకు 4 వేల మంది సడెన్ గుండె పోటుతో చనిపోతున్నారని తెలిపారు. సంవత్సరానికి 15 లక్షల మంది గుండెపోటులతోనే చనిపోయారనే సంచలన విషయాలను వెల్లడించారు. సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన సిపిఆర్ శిక్షణ కార్య క్రమంలో ఆయన పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరూ సీపీఆర్ పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. కేవలం 2 శాతం మందికే అవగాహన ఉందని.. 98 శాతం మందికి అవగాహన లేదన్నారు. అవగాహన లేకపోవడంతో చాలా మంది కార్డియక్ అరెస్ట్ తో చనిపోతున్నారని..

మిగతా... 2లో




## కాంగ్రెస్‌లో ఇలా చేరిక.. అలా రాజీనామా..!

- రాజకీయాల్లో కొత్త ట్విస్ట్ ఇచ్చిన డిఎస్
- తను పార్టీలో చేరలేదంటూ డిఎస్ ప్రకటన
- ఎప్పడూ కాంగ్రెస్ వాదినేనంటూ వెల్లడి
- తనకుమారుడి కోసమే గాంధీభవన్ వెల్లానని వివరణ

**హైదరాబాద్, మార్చి 27 (ప్రజామంటలు):** తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, పీసీసీ మాజీ అధ్యక్షుడు ధర్మ పురి శ్రీనివాస్ ఊహించని ట్విస్ట్ ఇచ్చారు. ఆదివారం నాడు కాంగ్రెస్ గూటికి చేరిన డీఎస్.. ఒక్కరోజు కూడా గడువక ముందే హస్తం పార్టీకి రాజీనామా చేసేశారు. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు డీఎస్ పంపారు. మరోవైపు.. ఆయన సతీమణి విజయలక్ష్మి కూడా మరో లేఖను విడుదల చేశారు. మొదట్నుంచీ కాంగ్రెస్ వాది అయిన డీఎస్.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత టీఆర్ఎస్ పార్టీలో చేరి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. ఆయన కుమారుడు ధర్మపురి సంజయ్ కూడా టీఆర్ఎస్ తీర్థమే పుచ్చుకున్నారు. ధర్మపురి అరవింద్ మాత్రం మొదట్నుంచీ బీజేపీలో ఉంటూ వస్తున్నారు. ఇలా తండ్రి ఒక పార్టీలో.. కుమారుడు మరో పార్టీలో ఉంటూ వస్తున్నారు. ఇలా చాలా రోజులు డీఎస్ కుటుంబంలో చేరికల చిచ్చు నడుస్తోంది. ఆ మధ్య రెండు, మూడేళ్ల పాటు డీఎస్ పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉన్న ఆయన.. మళ్లీ సొంతగూటికి చేరుకున్నారు.

మిగతా... 2లో

## ప్రజానాడి




## మాక్ టెస్టులతో అవగాహన

### విద్యార్థులకు సూచించిన సబిత

**హైదరాబాద్,మార్చి27(ప్రజామంటలు):** మాక్ టెస్టులతో ఎంసెట్ విద్యార్థులకు పరీక్షలపై అవగాహన ఏర్పడుతుందని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ప్రముఖ ఆన్‌లైన్ అసెస్‌మెంట్ ప్లాట్‌ఫామ్ సంస్థ ఎక్స్‌ప్లోర్ , కీసర గీతాంజలి కాలేజీ అఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మాక్ ఎంసెట్ టెస్ట్‌కు సంబంధించిన పోస్టర్‌ను మంత్రి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మాక్ టెస్ట్ నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులను మంత్రి అభినందించారు. విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి పరీక్షలు రాయాలని సూచించారు. సంస్థ డైరెక్టర్ అఖిల్ మోదే మాట్లాడుతూ ఈ సిరీస్‌లోని నాలుగు మాక్ టెస్టులను ఎంసెట్‌కు హాజరుకానున్న ఇంటర్మీడియట్ విద్యార్థులు కోసం ప్రాక్టీస్ కోసం వినియోగించుకోవచ్చని తెలిపారు. పరీక్ష రాసిన వారికి వారి ఫలితాలు వెంటనే తెలుపనున్నట్లు పేర్కొన్నారు. తద్వారా మెయిన్ పరీక్షలకు విద్యార్థులు మరింత మెరుగైన కృషి చేయవచ్చునని తెలిపారు. సంస్థ డైరెక్టర్ తాడేపల్లి సునీల్ మాట్లాడుతూ ప్రశ్నపత్రాలు అనుభవజ్ఞులైన అధ్యాపకులచే తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. తొలి మాక్ టెస్ట్ ఏప్రిల్ 5న ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మాక్ టెస్టులు ఏప్రిల్ 15, 25, 30 తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

కార్యక్రమంలో ఎక్స్‌ప్లోర్ మార్కెటింగ్ హెడ్ ప్రణీత్ నల్లి పాల్గొన్నారు.




## టీఎస్‌పీఎస్సీ దిద్దుబాటు చర్యలు




- ఆఫీస్‌లోకి సెల్‌ఫోన్‌లు, పెన్‌డ్రైవ్‌లు నిషేధం
- కేసులో మరో నలుగురిని అరెస్ట్ చేసిన సిట్

**హైదరాబాద్,మార్చి27(ప్రజామంటలు):** ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనతో టీఎస్‌పీఎస్సీ దిద్దుబాటు చర్యలు చేపట్టింది. ఆఫీస్‌లోకి సెల్‌ఫోన్‌లు, పెన్‌డ్రైవ్‌లు తీసుకు రావద్దని నిషేధం విధించింది. ఇకపై ఏ ఫిర్యాదైనా ఆన్‌లైన్ ద్వారా తీసుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం అధికారులు ప్రత్యేక ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. టీఎస్పీఎస్సీ చైర్మన్ జనార్థన్ రెడ్డి అధ్యక్షతన కొనసాగుతున్న సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. టీఎస్పీఎస్సీలో పని చేస్తున్న ఉద్యోగులు, ఇతర సిబ్బంది తమ సెల్ ఫోన్లు, పెన్ డ్రైవ్ లను కార్యాలయం లోపలికి తీసుకురాకుండా నిషేధం విధించారు.

మిగతా... 2లో

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**మొదటి పేజీ తరువాయి..**

విద్యుత్ శాఖ ఉద్యోగులు కీలక పాత్ర పోషించారన్న బండి సంజయ్ .. ఎన్ని ఇబ్బందులున్నా ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని చెప్పారు. ఆర్టిజన్లు, విద్యుత్ ఉద్యోగులు సమ్మెలోకి దిగితే మొత్తం రాష్ట్ర పాలనా యంత్రాంగమే కుప్పకూలుతుందని హెచ్చరించారు. 1999 నుంచి 2004 వరకు విద్యుత్ సంస్థల్లో నియమితులైన వారికి జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్న ఆయన.. ఆర్టిజన్ల సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్లు న్యాయపరమైనవని అన్నారు. జీపీఎఫ్, పీఆర్సీ వంటి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోం దని బండి సంజయ్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వం మొదటి నుంచి చిన్నచూపు చూస్తుందన్నారు బండి సంజయ్. ప్రభుత్వ ఉద్యోగులకు, ఆర్టీసీ కార్మికులకు ఇవ్వాల్సిన డీఏ బకాయిలు ఇప్పటికీ పెండింగ్ లో నే ఉన్నాయని.. కొత్త పీఆర్ సీ గురించి ప్రభుత్వం కనీసం స్పందించడం లేదన్నారు. ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఇన్సెంటీవ్ లు, పీఆర్ సీ, జీపీఎఫ్ వంటి సమస్యల విషయంలో ప్రభుత్వం వెంటనే ఉద్యోగులు, ఆర్టిజన్లతో చర్చలు జరపాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయపరమైన కోరికలు పరిష్కరించని పక్షంలో తెలంగాణ ఉద్యోగులు ఈ ప్రభుత్వంపై తిరగడబే రోజులు వస్తాయని హెచ్చరించారు.

## నడక భక్తులకు దివ్యదర్శనం టోకెన్లు

**మొదటి పేజీ తరువాయి..**

వేసవి ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి నడిచి వచ్చే భక్తులకు దివ్య దర్శన టోకెన్లు జారీ చేయనున్నట్టు. అలిపిరి నడక దారిలో రోజుకు 10వేల టోకెన్లు శ్రీవారి మెట్టు నడకదారిలో రోజుకు 5వేల టోకెన్లు జారీ చేయనున్నట్టు తెలిపారు. వేసవిలో బ్రేక్ సిఫారసు లేఖలను తగ్గిస్తామన్నారు. ముఖ గుర్తింపుతో పారదర్శకంగా వసతి సౌకర్యం కేటాయింపులు చేయనున్నట్టు తెలిపారు. వేసవిలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందుల లేకుండా ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. భక్తుల కోరిక మేరకు ఏప్రిల్ 1వ తేదీ నుండి ప్రయోగాత్మకంగా వారం రోజుల పాటు అలిపిరి మార్గంలో 10 వేలు, శ్రీవారిమెట్టు మార్గంలో 5 వేల దివ్యదర్శనం టోకెన్లు మంజూరు చేస్తామని, ఆ తరువాత భక్తుల సూచనలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకుంటామని టిటిడి ఛైర్మన్ శ్రీ వైవి.సుబ్బారెడ్డి వెల్లడిరచారు. తిరుమల అన్నమయ్య భవనంలో సోమవారం ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి ఛైర్మన్ మీడియా సమావేశం నిర్వహించారు. తిరుమలలో రానున్న వేసవి సెలవుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న ఏర్పాట్లను తెలియజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి. ఏప్రిల్ 15 నుండి జులై 15వ తేదీ వరకు భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుంది కావున సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విఐపి బ్రేక్, శ్రీవాణి, టూరిజం కోటా, వర్చువల్ సేవలు, రూ.300/- దర్శన టికెట్లు తగ్గించనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు నెలల పాటు విఐపిలు సిఫారసు లేఖలను తగ్గించాలని కోరడమైనది.

తద్వారా సామాన్య భక్తులు శ్రీవారి దర్శనం కోసం ఎక్కువ సమయం వేచి ఉండకుండా త్వరితగతిన దర్శనం కల్పించడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఆలయ మాడ వీధులు, భక్తుల రద్దీ ఉన్న ప్రాంతాల్లో భక్తులకు కాళ్లు కాలకుండా కూల్ పెయింట్ వేస్తామన్నారు. తిరుమలలో 7500కు పైగా గదులు ఉన్నాయి. వీటిలో 40 వేల మందికి సరిపడా వసతి అందుబాటులో ఉంది. దాదాపు 85 శాతం గదులు సామాన్య భక్తుల కోసమే కేటాయించడం జరిగింది. ఇటీవల ప్రవేశపెట్టి ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ ద్వారా గదుల కేటాయింపులో పారదర్శకతను పెంచడం జరిగింది. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనం, పాత అన్నదానం కాంప్లెక్స్, పిఏసి'2, 4తోపాటు నారాయణగిరి ఉద్యానవనాల్లోని క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లలో అన్నప్రసాదాలు



పంపిణీ చేస్తాం. అన్ని ముఖ్యమైన ప్రాంతాల్లో జలప్రసాద కేంద్రాల ద్వారా భక్తులకు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచుతాం. మెరుగ్గా పారిశుద్ధ్య ఏర్పాట్లు చేస్తాం.

ప్రధాన కల్యాణకట్ట, మినీ కల్యాణకట్టల్లో నిరంతరాయంగా సేవలందించేందుకు ఏర్పాట్లు చేసామని అన్నారు. భక్తులకు కొరత లేకుండా తగినన్ని లడ్డూలు నిల్వ ఉంచుకుంటాం. టిటిడి విజిలెన్స్, పోలీసుల సమన్వయంతో భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పించడంతోపాటు ట్రాఫిక్ సమస్య లేకుండా చూస్తాం.

శ్రీవారి సేవకులతో వివిధ విభాగాల్లో భక్తులకు సేవలందిస్తామని వైవి వివరించారు.

## కవిత అభ్యర్థనపై సుప్రీం తిరస్కరణ

మొదటి పేజీ తరువాయి..

ఢిల్లీ మద్యం కేసులో ఈడీ సమన్లపైనా కోర్టు ఎలాంటి స్టే ఇవ్వకపోవడం చర్చనీయాంశంగా మారింది. పీఎంఎల్ఏ కింద మహిళలను ఈడీ కార్యాలయంలో ప్రశ్నించడంపై విచారణకు సుప్రీం అంగీకరించింది. ఇదే తరహా వినతితో ఉన్న నళిని చిదంబరం పిటిషన్ తో కవిత పిటిషన్ ను జతచేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఆ తర్వాత కేసు విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో ఎమ్మెల్సీ కవితను ఈడీ మార్చి 11న తొలిసారి విచారించింది. ఆ తర్వాత 16న మరోసారి హాజరుకావాలని నోటీసులు జారీ చేసింది. అయితే చట్టప్రకారం మహిళలను వారి ఇంటిదగ్గరే విచారించాల్సి ఉన్నా...ఈడీ కార్యాలయానికి తనను పిలవడాన్ని సవాల్‌చేస్తూ కవిత మార్చి 14న సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై అత్యవసర విచారణ చేపట్టాలని ఆమె తరఫు న్యాయవాదులు 15న సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనాన్ని కోరారు. సీజేఐ మాత్రం అందుకు తిరస్కరించి ఈ నెల 24న విచారిస్తామని చెప్పారు. కానీ ఆరోజు కేసు విచారణకు రాలేదు. దీంతో 27వ తేదీన జస్టిస్ అజయ్‌రస్తోగి, జస్టిస్ బేలా ఎం.త్రివేది ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. ఢిల్లీ లిక్కర్ స్కాం విచారణను ఈడీతో కాకుండా...కోర్టు పర్యవేక్షణలోని సిట్ ఏర్పాటు చేసి.. విచారణ చేయాలంటూ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును కోరారు. ఈడీ విచారణను సవాల్ చేస్తూ.... సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో అభ్యర్థించారు. ఈడీ సమన్లు రద్దు చేయాలని.. మహిళలను ఇంటి వద్దే విచారణ చేయాలని.. తనను అరెస్ట్ చేయకుండా ఆదేశాలివ్వాలని పిటిషన్ వేశారు. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. గతంలో దాఖలు చేసిన నళినీ చిదంబరం పిటిషన్‌కు ఈ కేసును ట్యాగ్ చేసిన సుప్రీంకోర్టు.. కేసు విచారణను 3 వారాలకు వాయిదా వేసింది. మహిళలను ఈడీ ఆఫీస్‌కు పిలిచి విచారణ జరిపే విషయంలో గతంలో నళినీ పిటిషన్ దాఖలు చేశారు. చట్టప్రకారం మహిళలను వారి ఇంటిదగ్గరే విచారించాల్సి ఉన్నప్పటికీ ఈడీ కార్యాలయానికి పిలవడాన్ని సవాల్‌చేస్తూ కవిత మార్చి 14న సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఢిల్లీ లిక్కర్ స్కాం విచారణను ఈడీతో కాకుండా.. కోర్టు పర్యవేక్షణలోని సిట్ ఏర్పాటు చేసి, విచారణ చేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సుప్రీంకోర్టును కోరారు. ఈడీ విచారణను సవాల్ చేస్తూ.. సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ద్వారా ఈ అభ్యర్థన చేశారు. ఈడీ సమన్లు రద్దు చేయాలని, మహిళలను ఇంటి వద్దే విచారణ చేయాలని, తనకు వ్యతిరేకంగా ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు ఎమ్మెల్సీ కవిత. కవిత తరపున కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. మరోవైపు.. తమను సంప్రదించకుండా ఆదేశాలు ఇవ్వొద్దని ఈడీ కేవియట్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే.

## అదానీ వ్యవహారంపై జెపిసికి డిమాండ్

**మొదటి పేజీ తరువాయి..**

విధించినందుకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ ఎంపీలు నల్లరంగు దుస్తులు ధరించి నిరసన తెలిపారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు విధించడాన్ని నిరసిస్తూ.. విపక్ష పార్టీలకు చెందిన ఎంపీలు నల్ల దుస్తులు




ధరించి నిరసన ప్రదర్శన చేపట్టారు. పార్లమెంట్ ఉభయసభల్లోనూ విపక్ష ఎంపీలు ప్లకార్డులను ప్రదర్శించారు. లోక్‌సభలో కొందరు ఎంపీలు స్పీకర్ ఓం బిర్లా చైర్‌ను ముట్టడించారు. స్పీకర్ చైర్‌పై పేపర్లు చించి విసిరేశారు. ప్లకార్డులను కూడా విసిరేశారు. అయితే ఆందోళనల మధ్యలోనే స్పీకర్ బిర్లా సభను సాయంత్రం 4 గంటల వరకు వాయిదా వేశారు. రాజ్యసభను 2 గంటల వరకు వాయిదా వేశారు. తరవాత పార్లమెంట్ ఆవరణలో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహం వద్ద విపక్ష నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారు. అదానీ అంశంపై జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు అంశాన్ని కూడా ప్రస్తావించారు. రాహుల్ ఇష్యూకు నిరసనగా కూడా ప్రదర్శన చేపట్టారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించండి అంటూ ప్రతిపక్షాలకు చెందిన నేతలు నల్ల దుస్తులు ధరించి నిరసన తెలిపారు. రాహుల్ గాంధీకి మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీలు పెద్దఎత్తున నిరసనల నేపథ్యంలో లోక్‌సభ వాయిదా పడింది. మరోవైపు ఉదయం ఖర్గే ఆఫీసులో కాంగ్రెస్ ఎంపీలు భేటీ అయ్యారు. ఆ భేటీకి సోనియా గాంధీ కూడా హాజరయ్యారు. రాహుల్ అనర్హత వేటు అంశాన్ని వాళ్లు ప్రధానంగా చర్చించారు. నల్ల దుస్తుల్లో ఎంపీలు నిరసన ప్రదర్శనలో పాల్గొన్నారు. విపక్ష ఎంపీల భేటీకి నల్ల దుస్తుల్లో తృణమూల్ ఎంపీలు కూడా హాజరయ్యారు. పార్లమెంట్‌లోని కాంగ్రెస్ చీఫ్ మలికార్జున్ ఖర్గే కార్యాలయంలో భావసారూప్యత కలిగిన ప్రతిపక్షాల సభ్యులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో తృణమూల్ కాంగ్రెస్ సభ్యులు కూడా పాల్గొన్నారు.ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు ముందుకు వచ్చిన వారికి కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ధన్యవాదాలు తెలిపారు.కాంగ్రెస్ మాజీ అధినేత్రి సోనియా గాంధీ సోమవారం పార్లమెంటులో బూడిద రంగు చీరలో కనిపించారు. మరోవైపు కీలక బిల్లుల ఆమోదం కోసం రాజ్యసభ ఎంపీలకు బీజేపీ సోమవారం విప్ జారీ చేసింది.కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఛాంబర్‌లో ప్రతిపక్ష నేతల వ్యూహాత్మక సమావేశంలో కాంగ్రెస్ పార్టీతోపాటు డీఎంకే, ఎస్పీ, జేడీయూ, బీఆర్ఎస్, సీపీఎం, ఆర్జేడీ, ఎన్సీపీ, సీపీఐ కేరళ కాంగ్రెస్, టీఎంసీ,ఆప్ పార్టీల సభ్యులు, నేతలు పాల్గొన్నారు.

## రాహుల్‌జీ ఇల్లు ఖాళీ చేయండి

**మొదటి పేజీ తరువాయి..**

జారీ చేసింది. సోమవారం ఈ మేరకు రాహుల్ గాంధీకి సమాచారం ఇచ్చింది ప్యానెల్...రాహుల్ గాంధీ 2004లో ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నుంచి మొదటిసారి లోక్‌సభ ఎన్నికల్లో గెలిచినప్పుడు ఆయనకు ఢిల్లీలో తుగ్లక్ రోడులో ఇల్లును కేటాయించారు. అదే ఇంట్లో రాహుల్ ఇప్పటివరకు కొనసాగు తున్నారు. ఏప్రిల్ 22 లోపు ఇళ్లు ఖాళీ చేయాలని నోటీసుల్లో స్పష్టం చేసింది. ఎంపీగా అనర్హత వేటు పడటంతో ఈనిర్ణయం తీసుకున్నట్లుగా ప్రకటించింది ప్యానెల్ . ఇక నుంచి నెలవారీగా అందే జీతం, అలవెన్సులు, ఫోన్ , మెడికల్ సౌకర్యాలు కూడా రద్దు కానున్నాయి. అనర్హత వేటు పడిన ఎంపీకి ప్రభుత్వ బంగ్లాలో ఉండే అర్హత లేదని ప్యానెల్ స్పష్టం చేసింది. మోడీ పేర్లపై కామెంట్స్ చేసిన కేసులో.. సూరత్ కోర్టు రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించింది. ఆ వెంటనే బెయిల్ మంజూరు చేస్తూ.. తీర్పుపై అప్పీల్ చేసుకోవటానికి 30 రోజుల గడువు కూడా ఇచ్చింది కోర్టు. తీర్పుపై అప్పీల్ చేసుకునే లోపే.. సూరత్ కోర్టు తీర్పుపై కేంద్ర ప్రభుత్వం చకచకా చర్యలు తీసుకుంది. మొన్నటికి మొన్న డిస్ క్వాలి÷ చేయగా.. ఇప్పుడు ఎంపీగా కేటాయించిన ఇంటిని ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చింది.

## సిఎం కెసిఆర్‌నే?... బ్రోకర్ అంటావా..!?

మొదటి పేజీ తరువాయి..

మోడీ పార్లమెంటు సాక్షిగా అవమాన పరిచారని అన్నారు. మోడీ తన దోస్తులకు దోచిపెడుతున్నారని ఆరోపించారు. డబుల్ ఇంజన్ అంటే ప్రధాని, అదానీ అని విమర్శించారు. అదానీ కోసం మోడీ ఎంతకైనా తెగిస్తారని చెప్పారు. తెలంగాణపై కేంద్రం వివక్షను చూపిస్తుందని.. రాష్ట్రాన్ని శత్రువుగా చూస్తుందన్నారు. రాష్ట్రంలో సంక్షేమం అందని ఇల్లు లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వం సుసాధ్యం కానీ పనులను చేసి చూపిస్తుందన్నారు. బీజేపీ రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలు అమలు అవుతున్నాయా అని ప్రశ్నించారు. గ్రామస్వరాజ్యంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కేంద్రం అవార్డులు అయితే ఇస్తుంది కానీ నిధులను మాత్రం ఇవ్వడం లేదని చెప్పారు. రూ. కోటి బకాయిలున్న గ్రామాలకు వెంటనే నిధులను విడుదల చేస్తామని, ఇందుకోసం రూ. 1300 కోట్ల నిధులను కేటాయిస్తున్నట్లుగా తెలిపారు. మా మీద కాదు మోదీ, సంజయ్ మీద దాడి చేయండి. కరీంనగర్‌కు ఏం చేసినవో చెప్పు సంజయ్ అని నిలదీయండి. హైదరాబాద్ నగర శివార్లలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్‌లోని ఓ ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పైలెట్ రోహిత్‌రెడ్డి (తాండూరు), గువ్వల బాలరాజు (అచ్చంపేట), బీరం హర్షవర్ధన్‌రెడ్డి (కొల్లాపూర్), రేగా కాంతారావు (పినపాక)ను ఢిల్లీకి చెందిన కొందరు వ్యక్తులు సంప్రదించారని ఎమ్మెల్యేలు ఆరోపించారు. పార్టీ ఫిరాయిస్తే వారికి ఒక్కొక్కరికీ రూ.100 కోట్ల చొప్పున ఇస్తామని.. దాంతోపాటు కాంట్రాక్టులు కూడా ఇప్పిస్తామని ప్రలోభానికి గురిచేసేందుకు ప్రయత్నించారని చెప్పారు. ఈ కేసులో బీఎల్ సంతోష్‌కు సీఆర్‌పీసీ 41ఏ కింద సిట్ నోటీసులు జారీ చేసింది.కరీంనగర్ ఎంపీగా నాలుగేళ్లలో ఏం పీకినవని నిలదీయాలని విద్యార్థులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. కేటీఆర్ పర్యటన నేపథ్యంలో కాన్వాయ్‌కి అడ్డుగా ఏబీవీపీ కార్యకర్తలు అడ్డుగా వచ్చి నినాదాలు నినాదాలు చేశారు. ఈ విషయంలో ఆత్మీయ సభలో ఏబీవీపీ కార్యకర్తలనుద్దేశించి మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఎక్కడి సిరిసిల్ల ఎక్కడికి వచ్చింది? విద్యావ్యవస్థలో ఇలా అవుతుందని ఎవరైనా అనుకున్నారా? సిరిసిల్ల మెడికల్ కాలేజీ ప్రారంభమవుతుందని అనుకున్నామా? మరి విద్యార్థులు అడ్డం వచ్చి లొల్లి పెట్టవచ్చునా? జిల్లాకో మెడికల్ కాలేజీ ఇచ్చిన కేసీఆర్ ఎక్కడా? తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని దౌర్భాగ్యపు ప్రధాని ఎక్కడా? ఆయనతో మనకు పోలికనా..? ఒక్క మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, నవోదయ పాఠశాల, కస్తూర్బా ఇవ్వలే. పోయినసారి కరీంనగర్‌కు ట్రిపుల్ ఐటీ వచ్చినట్టే వచ్చి ఎత్తిపోయింది. విద్యార్థులు ఎవరిపై కొట్లాడాలి? మనం ఏం చేస్తున్నామో కొద్దిగా సోయి ఉండాలి. ఇన్ని చేసిన ప్రభుత్వంపైకి.. వ్యవసాయ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ పెట్టి.. బ్రహ్మాండంగా జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలు తెస్తే నలుగురు పిల్లలను ఉసిగొల్పి అడ్డం పంపడం న్యాయమా? ఇది సరైందేనా? విద్యావ్యవస్థలో ఎక్కడ ఉండే సిరిసిల్ల ఎక్కడికి వెళ్లిందో ఆలోచన చేయొద్దా? వట్టిగనే ఆగమైపోదామా? దమ్ముంటే నరేంద్ర మోదీ, బండి సంజయ్‌పై దాడి చేయాలని అన్నారు. నాలుగేళ్ల అయ్యింది ఎంపీ అయ్యి మరి ఏం పీకనవ్ అని గల్లా పట్టి నిలదీసి అడగాలి. ఇజ్జత్, మానం ఉంటే ఏం చేసినవో చెప్పు అంటే ఏం తెల్వది. మీదికి అడ్డం పొడువు మాట్లాడుతడు. బాధ ఎందుకు అనిపిస్తుందంటే.. 'ఇది నిన్న పేపర్. నేను వాలాయించి తెచ్చుకున్న. ఈ పేపర్లలో ఏం రాశారో ఎరుకేనా? టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ కేటీఆర్ పనే. ఆయన రాజీనామా ఎట్ల చేయడో చూస్తా. ఇంకా దారుణం ఏంటంటే.. ముఖ్యమంత్రిని పట్టుకొని బ్రోకర్ అంటున్నడు. నాకు అనరాదా? నీ ప్రధానమంత్రి అదానీకి బ్రోకర్ అని నేను అనలేనా? మీ ప్రధాని నరేంద్ర మోదీ ఓ బ్రోకర్ అని అనలేనా? కానీ.. నేను అన. మాకు సంస్కారం ఉంది కాబట్టి నేను అన. దేశమంతా అంటుంటి నేను అన. మాకు చేత కాదా? మాకు మాటలు రావా? నేను సిరిసిల్లకు మెడికల్ కాలేజీ, ఇంజినీరింగ్ కాలేజీ, వ్యవసాయ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ తీసుకువచ్చినట్లు వెల్లడించారు. నువ్వు తెచ్చిన బుడ్డ పాఠశాలనైనా చూపిస్తావా? మా నేతన్నలకు సిరిసిల్లలో వేలకోట్ల ఆర్డర్లు బతుకమ్మ చీరెలకు నేను. ఆర్‌వీఎం ఆర్డర్లు తెచ్చింది రాష్ట్ర ప్రభుత్వం నుంచి. మరి నువ్వు చూపిస్తావా? నేతన్నలకు చేసిన పని. నువ్వు చేసింది ఏమైనా ఉందా? ఇక్కడ అపెరల్ పార్క్ ఉన్నది. కొత్తగా కడుతున్నమ్ వర్కర్ టూ ఓనర్.. రూ.400కోట్లతో 1100 మందిని ఓనర్లు చేయబోతున్నాం. నిన్నే మొన్న అడ్డమైనా ఆరోపణలు చేశాడు. నేను నవ్వాలా? ఏడ్వాలా? ఆయన తెలికి. రేవేంత్‌రెడ్డి, బండి సంజయ్ ఇంకా అందరి మాటలు వింటే నాకైతే ఒకటే అనిపించింది. జీవితంలో వీరంతా ఒక్క పరీక్షనైనా రాశారో లేదో నాకైతే డౌటే. వీళ్లకు చదుకున్నడా? రేవంత్ డిగ్రీ ఏందో ఎవరికైనా తెలుసా? నిజామాబాద్ ఆయనది ఫేక్ డిగ్రీ. రాజస్థాన్‌లో దొంగ డిగ్రీ పెట్టి దొరికిపోయిండు. ఇక్కడ ఆయన ఇట్లున్నడు. కిషన్‌రెడ్డేమో.. ఆయన గురించి చెబితే బాగుండదు. కుర్‌కురే ప్యాకెట్లు పంచుతడు కోవిడ్‌లో. ఇజ్జత్ మానం ఉన్నోళ్లేనా? పురాగ ఇడిసిపెట్టినోళ్లు అనాల్నా' అంటూ చురకలంటించారు. సీతాఫల్‌మండి రైల్వేస్టేషన్‌లో ప్యాసింజర్ లిఫ్ట్ ప్రారంభించి.. దాని కింద జాతికి అంకితం చేసిన కిషన్‌రెడ్డి అని రాసుకున్నరు. కేసీఆర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కట్టారు. నేను కూడా ఏదైనా చేయాలని కిషన్‌రెడ్డి సీతాఫల్ మండి రైల్వేస్టేషన్‌లో రెండు లిఫ్టులు పెట్టించారు. ఇదీ వీళ్ల పనితీరు. ఒక స్కూల్‌తేను చేత కాదు.

ఓ గుడి కట్టే చేత కాదు. ఏ వర్గానికి సహాయం చేసే చేత కాదు. ఇంకా పైనుంచి మాటలు. తొమ్మిదేళ్లలో ఒక శత్రుదేశాన్ని చూసినట్లు, పొరుగు దేశాన్ని చూసినట్లు పగపట్టి తెలంగాణ పుట్టుకనే అవమానించిన వ్యక్తి నరేంద్ర మోదీ కాదా? తల్లిని చంపింది అన్నది ఈ దౌర్భాగ్యపు ప్రధానమంత్రి కాదా? నేను అనేది తప్పు? పార్లమెంట్‌లోనే అన్నడు.

## టీఎస్‌పీఎస్సీ దిద్దుబాటు చర్యలు


**మొదటి పేజీ తరువాయి..**

వెంటనే అమల్లోకి వస్తుందని నిర్ణయించారు. సెల్ ఫోన్లు, పెన్ డ్రైవ్‌ల నిషేధంపై ఉద్యోగులకు కమిషన్ పలు సూచనలు చేయనుంది. వచ్చే నెలలో జరిగే పరీక్షలపైనా కమిషన్ సభ్యులు చర్చిస్తున్నారు. అభ్యర్థుల ఫిర్యాదు కోసం ప్రత్యేకమైన ఆన్ లైన్ వ్యవస్థను బలోపేతం చేసేలా పలు నిర్ణయాలు తీసుకోనున్నారు. పేపర్ల లీకేజీలపై సిట్ అధికారులు ఇచ్చిన నివేదికపైనా కూడా కమిషన్ సభ్యులు చర్చించారని తెలుస్తోంది. సమావేశం అనంతరం పలు ప్రకటనలు వెలువడే అవకాశం ఉందని సమాచారం అందుతోంది. ఇకపోతే టీఎస్‌పీఎస్సీ లీకేజీ కేసు లో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో ఇప్పటికే 15 మందిని అరెస్ట్ చేసిన సిట్ అధికారులు మరో నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. కాగా ఏఈ ప్రశ్నాపత్రాన్ని నిందితులు డాక్యా అండ్ గ్యాంగ్ బ్లాక్ టికెట్ల మాదిరిగా విక్రయించినట్లు తెలుస్తోంది. ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేయడానికి పెట్టిన ఖర్చును తిరిగి సమకూర్చుకునే క్రమంలో చెయిన్ ప్రాసెస్‌లో కొనుగోలు పెట్టినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. షాద్‌నగర్‌కు చెందిన రాజేంద్రకు రూ.10 లక్షలు ఒప్పందం కింద డాక్యా ఏఈ పేపర్ అమ్మినట్లు తెలిసింది. ఇంట్లో బంగారాన్ని తాకట్టు పెట్టి ప్రశ్నాపత్రాన్ని కొనుగోలు చేసిన రాజేంద్ర.. ఆ పేపర్‌ను వేరొకరికి విక్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే ఒకరి నుంచి ఒకరికి దాదాపు వంద మందికి ప్రశ్నాపత్రం చేరినట్లు భావిస్తున్నారు. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు అనుమానిస్తున్నారు. కాగా రేణుక, డాక్యా నుంచి అత్యధికంగా పాలమూరు పరిసర ప్రాంతాలకు చెందిన అభ్యర్థులకు పేపర్ వెళ్లినట్లుగా అధికారులు గుర్తించారు. ఇక ఈ కేసులో నలుగురు నిందితులను సిట్ అధికారులు రెండో రోజు విచారిస్తున్నారు. ప్రవీణ్, రాజశేఖర్, డాక్యా నాయక్, కేతావత్ రాజేశ్వర్‌లను సుధీర్ఘంగా విచారిస్తున్నారు. వారు బస చేసిన హోటల్‌కు తీసుకెళ్లి ప్రశ్నించారు. గ్రూప్ – 1 ప్రిలిమినరీ పరీక్షలో 100 మార్కుల కంటే ఎక్కువ సాధించిన 20 మంది అభ్యర్థుల వివరాలను కూడా సేకరించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటికే నలుగురు నిందితులను సిట్ ఆరు రోజుల పాటు కస్టడీలో విచారించింది. సిట్ అధికారుల నోటీసులతో... విచారణ అధికారి ముందుకు 100 మార్కులకు పైగా సాధించిన అభ్యర్థులు క్యూ కట్టారు. గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షలో 100 మార్కులకు పైగా సాధించిన కొందరు అభ్యర్థులకు నిందితులతో సంబంధాలు ఉన్నట్లు సిట్ అధికారులు గుర్తించారు.

## దేశంలో మళ్లీ ఆందోళనకరంగా కరోనా వ్యాప్తి

**మొదటి పేజీ తరువాయి..**

రెండు వేలకు చేరువలో కొత్త కేసులు నమోదవుతున్నాయి. తాజాగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. వరుసగా రెండోరోజు 1,800లకు పైనే కొత్త కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజే 1,890 కేసులు నమోదైన విషయం తెలిసిందే. రోజువారీ పాజిటివిటీ రేటు 3.19 శాతంగా ఉన్నట్లు కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. ఇక ఇప్పటివరకు నమోదైన మొత్తం పాజిటివ్ కేసుల్లో 0.02 శాతం మాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయని తెలిపారు. రికవరీ రేటు 98.79 శాతంగా, మరణాలు 1.19 శాతంగా ఉన్నాయని పేర్కొన్నారు.



అయితే కొత్త కేసుల్లో స్వల్ప తగ్గుదల కనిపించింది. గత 24 గంటల్లో 56,551 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు చేయగా.. 1,805 కేసులు బయటపడ్డాయి. దీంతో దేశంలో కరోనా బారిన పడిన వారి సంఖ్య 4,47,05,952కి చేరింది. ఇక దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య పది వేల మార్క్‌ను దాటింది. ప్రస్తుతం 10,300 కేసులు యాక్టివ్‌గా ఉన్నాయి. దేశంలో 2020 ఏప్రిల్ తర్వాత 2022 నవంబర్‌లో యాక్టివ్ కేసుల సంఖ్య పదివేల దిగువకు పడిపోయింది. అప్పటి నుంచి పదివేల మార్క్‌ను దాటడం ఇదే ప్రథమం. ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు 932 మంది కొవిడ్ (అనీలతిట-19) మహమ్మారి నుంచి కోలుకున్నారు. దీంతో మొత్తం కోలుకున్న వారి సంఖ్య 4,41,64,815కి చేరింది. మహమ్మారి కారణంగా ఆరుగురు మృతి చెందారు. ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒక్కొక్కరు చొప్పున మృతి చెందగా.. కేరళలో ఇద్దరు మృతి చెందారు. దీంతో మొత్తం మరణాల సంఖ్య 5,30,837గా నమోదైంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 220.65 (220,65,54,022) కోట్ల కరోనా వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేశామని కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ వెల్లడించింది.

## కాంగ్రెస్‌లో ఇలా చేరిక.. అలా రాజీనామా..!

**మొదటి పేజీ తరువాయి..**

వాస్తవానికి డీఎస్ చాలారోజులు కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు వార్తలు వస్తూనే ఉన్నాయి. చివరికి డీఎస్ చేరికకు అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చినా.. ఆయన తనయుడు ధర్మపురి సంజయ్ చేరిక ప్రతిపాదనపైన నిజామాబాద్ కాంగ్రెస్ నేతల నుంచి అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. దీంతో డీఎస్ చేరిక వాయిదా పడుతూ వస్తోంది. ఇటీవల అనారోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్న డీఎస్.. గాంధీభవన్‌కు వీల్ చెయిర్‌లోనే వచ్చారు. తన కుమారుడు సంజయ్ రాజకీయ భవిష్యత్తు, తన ఎదుగుదలకు దోహదపడిన కాంగ్రెస్ లోనే చివరి వరకు కొనసాగాలన్న ఆకాంక్షతో పార్టీ వ్యవహారాల ఇంచార్జి మాణిక్‌రావ్ ఠాక్రే, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అయితే పార్టీలో చేరిన కొన్ని గంటల వ్యవధిలోనే తాను రాజీనామా చేస్తున్నట్లు లేఖ విడుదల చేశారు. దీంతో 24 గంటల్లోనే ఏం జరిగిందో అని తెలంగాణ రాజకీయాల్లో పెద్ద హాట్ టాపిక్కే నడుస్తోంది. అయితే తన కుమారుడు ధర్మపురి సంజయ్ కాంగ్రెస్ పార్టీలో తిరిగి చేరిన సందర్భంగా, ఆశీస్సులు అందజేయడానికి గాంధీ భవన్‌కు వెళ్లిన నాకు కండువా కప్పి, నేను కూడా మళ్లీ పార్టీలో చేరినట్లుగా మీడియాలో ప్రచారం చేయడం జరిగింది. నేను ఎప్పటికీ కాంగ్రెస్ వాదినే కానీ, ప్రస్తుతం నా వయస్సు, ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉండదలుచుకున్నాను. పార్టీలో నా చేరికకూ, నా కుమారుడు సంజయ్ టికెట్‌కు ముడిపెట్టడం భావ్యం కాదు. కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు, సంప్రదాయాలు, ప్రజామోదం మేరకే పార్టీ టికెట్ల కేటాయింపు జరుగుతుందన్న విషయం మనకు తెలియనిది కాదు. ఆరోగ్య రీత్యా క్రియాశీల రాజకీయాలకు దూరంగా ఉన్న వివాదాల్లోకి లాగొద్దని విజ్ఞప్తి చేస్తూ, కాంగ్రెస్ పార్టీలో నేను మళ్లీ చేరానని భావిస్తే ఈ లేఖను నా రాజీనామాగా భావించి, ఆమోదించవల్సిందిగా కోరుకుంటున్నాను' అని డీఎస్ తన లేఖలో రాసుకొచ్చారు.ఢ'ఇగో డీఎస్ గారి రాజీనామా! ఇది రాజకీయాలు చేసే సమయం కాదు.. ఆయన్ను పార్టీలో చేర్చుకునే పద్ధతి కూడా ఇది కాదు. ఆయనకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి, పక్షవాతం కూడా వచ్చింది. దయచేసి మీ రాజకీయాలకు ఆయన్ను వాడుకోవద్దు. మీరు నిన్న పెట్టిన ఒత్తిడికి ఆయనకు రాత్రి ఫిట్స్ కూడా వచ్చింది. కాంగ్రెస్ వాళ్లకు చేతులు జోడించి దండం పెడుతున్నా.. ఇంకోసారి ఇటువైపు రాకండి. ఈ వయసులో అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన్ను ప్రశాంతంగా బతకనీయండి' అని డీఎస్ సతీమణి కాస్త ఘాటుగానే లేఖ విడుదల చేశారు. లేఖతో పాటు అటు డీఎస్.. ఇటు విజయలక్ష్మి వీడియోలు కూడా రిలీజ్ చేశారు. మొత్తానికి చూస్తే.. 24 గంటల వ్యవధిలోనే డీఎస్ కుటుంబంలో ఏం జరిగిందో తెలియట్లేదు కానీ.. సడన్‌గా ఆయన రాజీనామా మాత్రం తెలంగాణ రాజకీయాల్లో పెద్ద చర్చే జరుగుతోంది. కాగా.. క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉండాలని డీఎస్ నిర్ణయించుకున్నట్లు దీన్ని బట్టి చూస్తే స్పష్టంగా అర్థమవుతోంది. మాజీ ఎంపీ డీ శ్రీనివాస్ కాంగ్రెస్‌లో చేరికపై ఆయన కుటుంబంలో చిచ్చు రేగినట్లు తెలుస్తోంది. ఆదివారం కాంగ్రెస్‌లో డీ శ్రీనివాస్, ఆయన కుమారుడు సంజయ్ చేరారు. అయితే సోమవారం డీఎస్ రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను రాస్తున్న వీడియోను విడదల చేశారు.

## దేశంలో ఆందోళనకరంగా గుండెపోట్లు

**మొదటి పేజీ తరువాయి..**

అందుకే కార్డియక్ అరెస్ట్ పై అవగాహన కలిపిస్తున్నా మన్నారు మంత్రి. సిపిఆర్ చేయడానికి పెద్ద చదువు ఏమీ అవసరం లేదని.. అవగాహన ఉంటే చాలన్నారు. అన్ని శాఖల సిబ్బందికి శిక్షణ ఇస్తున్నామని..సడన్ కార్డియక్ అరెస్ట్ కి, హార్ట్ ఎటాక్ కి తేడా ఉందని..అప్పటికప్పుడు కుప్పకూలితే అది కార్డియక్ అరెస్ట్.. అలా జరిగినప్పుడు చేసేదే అంటారని వివరించారు మంత్రి హరీష్ రావు. అఖభీ కాకుండా ంఇఆ పరికరంతో కరెంట్ షాక్ ఇచ్చి ట్రీట్ మెంట్ ఇస్తామని..ఇదంతా కార్డియక్ అరెస్ట్ అయిన 5 నుంచి 10 నిమి షాల్లో జరగాలని చెప్పారు మంత్రి హరీష్. రాష్ట్రంలో 1200 సిపిఆర్ మిషన్లు కొనాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. 1500 కోట్లతో 1200 మిషన్లు కొనుగోలు చేస్తున్నామని స్పష్టం చేశారు. మారిన ఆహారపు అలవాట్లతో ఈ కార్డియక్ అరెస్ట్ వస్తుంది. కరోనా తర్వాత కూడా వస్తుందని డాక్టర్లు చెబుతున్నారని హరీష్ రావు తెలి పారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరు సీపీ ఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని మంత్రి హరిష్‌రావు సూచించారు.

## వడ్డెర సంఘ భవన నిర్మాణానికి నిధుల హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 12వ వార్డు గాంధీనగర్ కు చెందిన వడ్డెర సంఘం నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను ఎమ్మెల్యే



క్వార్టర్లో కలిసి వడ్డెర సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరగా 3 లక్షలు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లాల ఆనందరావు, జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పులి నరసయ్య, వడ్డెర సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రంగస్థల కళాకారులకు సన్మానం

**కొడిమ్యాల మార్చి 27 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోడిమ్యాల మండల కేంద్రము లోని విస్డమ్ పాఠశాల లో ప్రపంచ రంగ స్థల దినోత్సవం సందర్భంగా తారక రామా కళా నిలయం కొడిమ్యాల ఆధ్వర్యం లో పూర్వ రంగ స్థల నటులు




వడ్లకొండ హనుమాన్ లు, నిజాం రాజన్న, సందిరెడ్డి రాజిరెడ్డి, ఎర్రోజు బ్రంహానంద చారి, లింగం పెల్లి చిన్నయ్య, బోయిని రాజయ్య లను ఘనంగా సన్మానించారు. తారక రామ కళా నిలయం ప్రధాన కార్యదర్శి బొమ్మ సురేష్ మాట్లాడుతూ.... ఎంత సినిమా రంగం అభివృద్ధి చెందిన నాటక రంగం ను కాపాడుకోవాలని, రంగ స్థల కళాకారులను ప్రభుత్వము ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తారక రామ కళా నిలయం సభ్యులు బొమ్మ సురేష్, ఇనుగంటి సత్యా నందం, ఏనుగు ఆదిరెడ్డి, ముమ్మాడి హరికృష్ణ ప్రసాద్, హెచ్‌బి దీకొండ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ వీరభద్రుని హుండీ లెక్కింపు

**భీమదేవరపల్లి మార్చి 27 (ప్రజామంటలు):** కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ లెక్కింపులో నగదు రూ.లు



7,94,501/- కాయిన్స్ రూపంలో రూ.లు 44,086/- మొత్తం రూ.లు 8,38,586/- తో పాటు ఏడు విదేశీ కరెన్సీ నోట్లు లభించినట్లు వరంగల్ డివిజన్ ఇన్స్పెక్టర్ గూడూరి సంజీవరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి కిషన్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సరస్వతి సేవా సమితి కొత్తకొండ సభ్యులు, ఉప ప్రధాన అర్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు సదానందం, రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, శరత్ చంద్ర, శివ కుమార్, సిబ్బంది రామకృష్ణరావు, సంజీవరావు, సందీప్ శ్రీధర్, రాజు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పోరు యాత్ర

**ఎల్కతుర్తి మార్చి 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి సీపీఐ పార్టీ నుండి బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఇవ్వాలని కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టీయాలని ములుగులో గిరిజన యూనివర్సిటీ ఇయ్యాలని ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేదలేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేస్తూ ఈ ప్రజా పోరుయాత్ర



చేయడం జరుగుతుంది ఈ ప్రజా పోరాయాత్ర మూడోరోజు మహబూబాబాద్ మీదుగా కేసముద్రం నెల్లికుదురుల తొర్రూర్ మనకు సాగుతుంది. మన ఎలుకదుర్తి మండలం నుండి మూడో రోజు పాల్గొన్న జిల్లా మండల నాయకులు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కర్రె లక్ష్మణ్, సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి రాములు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి శనిరపు రాజకుమార్, మండల నాయకులు నిమ్మల మనోహర్, మర్రిపల్లి విజయ, గడ్డం లలిత, గడ్డం రాజనర్సు, కందుల కవిత, మేకల విజయ, తదితరులు హాజరైనారు.

# భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనం

● హాజరైన ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్

**ఎల్కతుర్తి మార్చి 27 (ప్రజామంటలు):** భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిధిగా హాజరైన హుస్నాబాద్ శాసనసభ్యులు వోడితల సతీష్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సత్య సాయి గార్డెన్ లో భారత రాష్ట్ర సమితి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్బంగా సతీష్ కుమార్ గారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంది ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు. మన ప్రభుత్వ పథకాలు పక్క రాష్ట్రాల్లో పేర్లు మార్చి అమలు చేస్తున్నారు. అంటే మన ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమం పక్క రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ ప్రధానమంత్రి అయితే మా రాష్టం కూడా అభివృద్ధి చెందుతుంది అని భావిస్తున్నారని తెలిపారు. రాబోవు రోజుల్లో బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని తెలిపారు అభివృద్ధి చేస్తున్న ప్రజల పక్షాన నిలబడ్డ ప్రభుత్వాన్ని గెలిపించండి పార్టీ కార్య కర్తలకు అండగా ఉంటుంది అని తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీని బలోపేతం చేసే దిశగా 10 గ్రామాల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో మాట్లాడుతూ... వారి గ్రామంలో వున్నా సమస్యలు పార్టీ బలోపేతానికి వారి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, రైతు బందు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గోళ్లే మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గం ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, సోషల్




మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి అధ్యక్షులు గోడిశాల విక్రమ్ గౌడ్, ఒడితల యూవసేన అధ్యక్షులు చిట్టీ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు చెవుల తిరుపతి, ఎస్సి సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, సీనియర్ నాయకులు గుండా ప్రతాపరెడ్డి, పిట్టల మహేందర్, మదన్ మోహన్ రావు, వేముల శ్రీనివాస్, సాతూరి చంద్రమౌళి, వెంకన్న, రాజేశ్వరరావు, భద్రయ్య, అల్లకొండ రాజు, వీరస్వామి, యూత్ నాయకులు మహేందర్ రెడ్డి, వంచనగిరి స్వామి, బందెల్ల శివ, దిలీప్ గౌడ్, గణేష్, సుర సాంబరాజు, కమలాకర్, సునీల్, సాయి, నరేందర్, నవీన్, జంపాల శివ, మహిళలు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

● టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** తెలంగాణ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ధ్వర్యంలో ఈనెల 28న ఇందిరా పార్కులో జరగనున్న ధర్నాను విజయవంతం చేయలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కానుగంటి రంజిత కుమార్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. సోమవారం జిల్లా కేంద్రంలో టిఎస్ టి యుటిఎఫ్ జనగామ జిల్లా ఆఫీసు బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్ రావు అధ్యక్షతన ఎంపిపిఎస్ పండ్లబడి లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రంజిత్ కుమార్ మాట్లాడుతూ..... బంగారు తెలంగాణలో ఉద్యోగులు, ఉపాధ్యాయులకు, నెల మొదటి తేదినే జీతాలు పొందడం అందని ద్రాక్షగా మారిందని విమర్శించారు. అధిక రెవెన్యూ ఉండి, మిగులు బడ్జెట్ గల తెలంగాణ రాష్ట్రంలో నిధుల సద్వినియోగం సక్రమంగా జరగకపోవడం వలన ఉద్యోగుల వేతనాలకు కటకట ఏర్పడుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమైంది అని అలాంటి వారి పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరియైనది కాదని అన్నారు. ఉద్యోగులు తమ భవిష్యత్ అవసరాల కోసం టిపిఎఫ్, టిఎస్జిఎల్ఐ పథకాలలో దాచుకొన్న డబ్బులను ఇవ్వడానికి నెలల తరబడి వేచి ఉండటం శోచనీయం అన్నారు. రిటైర్ అయిన ఉద్యోగుల వేతనాలు వేతన బకాయిలు, ఎయిడెడ్ ఉద్యోగుల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మార్చి నెలతో ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున వేల సంఖ్యలో ఇ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. జిల్లా అధ్యక్షులు పి. చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ.... జిల్లాలో




నోడల్ ఆఫీసర్సకు అసిస్టెంట్స్ గా కొందరు ఉపాధ్యాయులను డిప్యూటేషన్ పై నియమించడం సరియైంది కాదని, వెంటనే ఆ ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కారదర్శి ఆకుల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు మంగు జయప్రకాశ్ ,జిల్లా కోశాధికారి టి. సుధాకర్, జిల్లా కార్యదర్శులు మదూరి వెంకటేశ్, ఎ. యాదవరెడ్డి, సి..శ్రీనివాస్, ఎస్. నర్సయ్య, ఎస్బి. వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదంగా సాగుతున్న భగవద్గీత శిక్షణా తరగతులు

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు)** ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతాభవన్ లో గీత సత్సంగ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమం భగవద్గీత శిక్షణ తరగతులు సోమవారం పదవరోజుకు చేరాయి. వందలాదిమంది మాతలు, భక్తులు , ఉదయం 7:30 కి గీత భవన్ ప్రాంగణం చేరుకొని తొమ్మిది గంటల వరకు అత్యంత శ్రద్ధతో భగవద్గీత శిక్షణలో పాల్గొంటున్నారు. గురూజీ చీలమంతుల చత్రపతి ఈరోజు 17వ అధ్యాయం లోని, శ్రద్ధాత్రయ వివిభాగయోగం లోని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పిన సుఖాలు ఇచ్చేది సంపద కాదని జ్ఞానమని ,శాస్త్రం అనుసరిస్తే సుఖాలు కలుగుతాయని, మోక్షం కలుగుతుందని శాస్త్రాన్ని ఉపేక్షించేవాడు అసురుడు అవుతాడని, అలాగే కామ క్రోధములు నరకానికి ద్వారాలని, కామ క్రోధ లోబాలు శత్రువులని, వీటిని వదిలి పెట్టాలని, వదిలిపెట్టిన వాడు శ్రేయస్సును పొందుతాడని, ఈ మూడు గుణాలుంటే మానవుడు ప్రగతిని సాధించలేడని, వీటిని వదిలిపెడితే నిన్ను నీవు ఉద్ధరించుకున్న వాడవు అవుతావని లేకుంటే, జీవితం నరకప్రాయమని భగవంతుడు చెప్పిన విషయాలను చత్రపతి చక్కగా హృదయాలకు హత్తుకునే విధంగా తెలియజేశారు. ఈనాటి కార్యక్రమంలో గీత సత్సంగ్ కార్యదర్శి పాము పట్టి రవీందర్, జిడిగే రాము, గుడికందుల



శ్రీనివాస్, చీలమంతుల పద్మావతమ్మ, చీలమంతుల శివరాం, ఎన్నాకుల ప్రభాకర్, కోటగిరి అశోక్ కుమార్, శీలమంతుల శివరాం, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

# సిరి దారి ఆరోగ్య రహదారి

◆ చిరుధాన్యాలపై జెడ్పిహెచ్ఎస్ బాలికలకు అవగాహన


**గొల్లపల్లి మార్చి 27 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాలలో పిల్లలకు చిరుధాన్యాలపై అవగాహన మరియు హిమోగ్లోబిన్ టెస్టులు చేపించారు. మిల్లెట్లపై కొర్రలు, ఆర్కలు, కుర్రోలు ఊదలు, సామలు, జొన్నలు, రాగులు పై అవగాహన కలిగించి వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి వివరించి చెప్పడం. ఈ చిరుధాన్యాలు, మన బియ్యం, బియ్యము వాడుకునే విధంగానే దోసెలు ఇడ్లీలు లడ్డూలు గట్టుక ఉప్మా మురుకులు అన్ని రకాలుగా చేసుకున్న వచ్చునని మీరు గ్రామాలలో మీ తల్లిదండ్రులకు తప్పకుండా దీని వల్ల ఉపయోగం లను వివరించి తప్పకుండా వాడవలెనని కిశోర బాలికలకు చెప్పడం జరిగినది రోజు ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉండే బెల్లము రాగులు ఆకుకూరలు చిరుధాన్యాలు రోగాలన్నీ వారించి దేహాన్ని శుద్ధి చేస్తుందని ఆరోగ్యం అందిస్తుందని చెప్పరు కొర్రలు తీపి వగరు కలిగి ఉంటాయని మధుమేహం వ్యాధిగ్రస్తులకు మంచిగా ఆహారం శరీరంలో కొలెస్ట్రాల్ తగ్గిస్తుందని అధిక పీచు పదార్థం మానసంకృతులు కాలుష్యం ఐరన్ మన బద్ధకం లేకుండా చేస్తుందని వివరించడం జరిగినది. నరాల శక్తి మానసిక దృఢత్వం మూర్ఛ రోగాల నుండి విముక్తి వివరించారు కిశోర బాలికలకు జడ్పిహెచ్ఎస్లు బాలికల పాఠశాలలో హిమోగ్లోబిన్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్




బాలికల హెడ్మాస్టర్ నీరజ అధ్యాపక బృందం మరియు హెల్త్ సూపర్వైజర్ ద్వారక అంగన్వాడీ టీచర్స్ సరోజన, అనంతలక్ష్మి, విజయ, జమున, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## గుడ్ గవర్నెన్స్ విభాగంలో అవార్డును అందుకున్న మల్లంపల్లి గ్రామం

**అక్కన్నపేట్ 27 మార్చి (ప్రజామంటలు):** సిద్దిపేట జిల్లా స్థాయిలో దీన్ దయల్ ఉపాధ్యాయ పంచాయిత్ సతత్ వికాస్ పురస్కార్ భాగంగా అక్కన్నపేట మండలంలోని మల్లంపల్లి గ్రామముకు, గుడ్




గవర్నెన్స్ విభాగంలో అవార్డును తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ బహుమతిని సర్పంచ్ మార్క తిరుపతికి అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్బంగా మార్క తిరుపతి మాట్లాడుతూ.... గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కన్నపేట మండల ఎంపీడీవో సత్యపాల్, ఎంపీవో కవి కుమార్, ఎంపిపి మలోతు లక్ష్మీ భీలు నాయక్, జడ్పీటిసి భూక్య మంగ శ్రీనివాస్, శ్రీనివాస్, ఎంపిటిసి వేముల శ్రీనివాస్, అక్కన్నపేట ఎంపిటిసి పెసరు సాంబరాజు, వార్డు సభ్యులు పుల్లూరి శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ నగర్‌లో పోషన్ పక్వాడ్

**టీఆర్ నగర్ మార్చి 27 (ప్రజామంటలు):** టిఆర్ నగర్ అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం భాగంగా వార్డ్ కౌన్సిలర్ దేవేందర్ నాయక్ మాట్లాడుతూ



చిరుధాన్యాలు పై తల్లులకు, కిశోర బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. చిరుధాన్యాలు రాగులు సజ్జలు జొన్నలు సాములు లాంటి చిరుధాన్యాలు పౌష్టికాహారం ఆకుకూరలు కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలని చెప్పారు. ఏఎన్ఎం సమత మాట్లాడుతూ.... పోషక ఆహారం గురించి చెప్పారు. అంగన్వాడీ టీచర్ వనిత, పోషణ పక్వాడ్ లో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు. ఆశా మంజుల, లలిత, ఐకెపి భాగ్య లక్ష్మి ,తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై కల్నల్ డా. మాచర్ల బిక్షపతిచే అవగాహన సదస్సు

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** జనగామ నియోజకవర్గం మద్దూర్ చౌరస్తాలో సిపిఆర్ అవగాహన సదస్సును కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు





మాట్లాడుతూ యువత మద్యం మారక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రస్తుత సమాజంలో యువతకు (సి.పి.ఆర్) పై అవగాహన చాలా అవసరమని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలు, గ్రామాలు తిరుగుతూ సిపిఆర్ పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మాచర్ల బిక్షపతి తెలిపారు. స్వచ్ఛందంగా ప్రజారోగ్యం కోసం చేస్తున్న సిపిఆర్ కు ప్రజలనుండి మంచి స్పందన వస్తుంది. బిక్షపతి చేస్తున్న కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

## రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దుకు నిరసన తెలిపి మద్దతు తెలిపిన నాయకులు

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వాన్ని రద్దుకు నిరసనగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మద్దతు తెలిపిన లింగాల




గణపురం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. నేలపోగుల ఎంపిటిసి గుగ్గిల్ల నర్సయ్య, లింగాల గణపురం ఎంపీటీసీ కేమిడి బిక్షపతి, సిరిపురం మాణిక్యపురం ఎంపీటీసీ బర్ల మాధవి కుమార్, కుందారం ఎంపీటీసీ మందాపురం రజిత, ఉపేందర్, లింగాల గణపురం సర్పంచి సాదం విజయ మనోహర్, నాగారం సర్పంచ్ బొట్ల భాస్కర్, కుందారం సర్పంచ్ షాడ సుగుణ మైసరాములు మద్దతు తెలిపారు.

# ప్రజాస్వామ్యంలో విపక్షం బలంగా ఉండాల్సిందే!

దేశంలో విపక్షాల ఐక్యతకు ఇంతకన్నా మించిన సమయం లేదు. అన్ని పక్షాలు ఉమ్మడి ఎజెండాగా ముందుకు రావాల్సిన అవసరాన్ని గుర్తించాలి. దేశం కోసం విపక్షాల ఐక్యత అవసరం. ప్రజాస్వామ్యంలో బలమైన ప్రతిపక్షం ఉంటేనే ప్రజల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్దితోతో పనిచేయగలదు. ప్రతిపక్షం బలం గా లేకపోతే నిరంకుశ విధానాలు అమలవుతాయి. దేశంలో ప్రస్తుతం ఏకవ్యక్తి పాలన సాగుతోంది. నిరంకుశ విధానాలు మెల్లగా పాతుకుంటున్నాయి. ఎదర్కొనే వారు ఎవరూ లేరన్న పెదధోరణిలో పాలన సాగుతోంది. ప్రజల సమస్యలకన్నా సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. చేసేది గోరంత..ప్రచారం కొండంత అన్నట్లుగా ప్రచారం సాగుతోంది. ఈ తరహా ప్రజాస్వామ్యం సరికాదు. ప్రజల సమస్యలకు ప్రాధన్యం దక్కడం లేదు. అందుకే విపక్షాలు ఐక్యత ప్రదర్శించాలి. భేషజాలు పక్కన పెట్టాలి . ఇగోలు వదులుకోవాలి.

తెలంగాణ సిఎం కెసిఆర్‌కు కూడా ఇదో మంచి అవకాశం. విపక్షాలను కూడగట్టి ముందుకు సాగేందుకు మరోమారు నడుం బిగించాలి. విపక్షనేతలు కూడా కేవలం అధికారం లక్ష్యంగా కాకుండా..ప్రజల పక్షాన గొంతుక కావడానికి ముందుకు రావాలి. దేశం ఎదుర్కొంటున్న అనేకానేక సమస్యలపై ఉమ్మడి ఎజెండా రూపొందించుకోవాలి. ఉమ్మడిగానే గొంతు వినిపించాలి. నిజానికి విపక్షాలకు ఇది పరీక్షా సమయం. దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించాలి. మోడీ ప్రభుత్వ విధానా లపైనా చర్చించాలి. ఇందుకు అనుగు ణంగా వేదిక తయారు చేసుకోవాలి. అప్పుడే విపక్ష పార్టీల మధ్య ఐక్యత సాధ్యం కాగలదు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత రాహుల్ గాంధీపై అనర్హత వేటు వ్యవహారంతో దేశ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రతిపక్షాలను ఈ సమస్య ఒక్కతాటి మీదకు తీసుకొస్తోంది. కొంతకాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్న పార్టీలు సైతం ఇప్పుడు కలిసి వస్తున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లోక్‌సభ సభ్యత్వానికి అనర్హుడుగా ప్రకటిస్తూ సెక్రటరీ జనరల్ నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా ప్రధాని మోడీ హయాంలో ప్రజాస్వామ్యం దుర్దశకు చేరుకుందని కాంగ్రెస్ సహా విపక్షాలు ఆరోపి స్తున్నాయి. అయితే విపక్షాల ఐక్యతకు, పోరాటానికి ఇదొక్కటే కారణం కారాదు. దేశంలో ప్రస్తుతం ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తీసుకుని వాటిపై చర్చించాలి. విపక్షాలు అధికారంలోకి వస్తే ఏం చేయ బోతాయన్న దానిపై స్పష్టత ఇవ్వాలి. ఉమ్మడి కార్యాచరణ ప్రకటించాలి. దానిని ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలి. అప్పుడే ప్రజలు కూడా మోడీకి ప్రత్యామ్నా యం ఉందని నమ్ముతారు. నిజానికి కర్నాకటలో రాహుల్ మాట్లాడితే..గుజరాత్‌లో కేసు నమోదు కావడం.. సూరత్‌జిల్లా మెజిస్ట్రేట్ ఇచ్చిన తీర్పును ఆగమేఘాల మీద అమలు చేయాడం అంతా బిజెపి వ్యూహంలో భాగంగానే చూడాలి. ఇలా అన్ని విషయాల్లో మోడీ స్పందిం చి ఉంటే బాగుండేది. కానీ అలా జరగడంలేదు. ఇకపోతే రాహుల్ విషయంలో పై కోర్టుకు వెళ్లడానికి సూరత్ కోర్టు నెల రోజుల వ్యవధినిస్తూ కేవలం శిక్ష అమలును మాత్రమే నిలిపేసింది. నేర నిర్ధారణను



అలాగే వుంచింది. అప్పీల్‌కు వెళితే హైకోర్టు రెండింటిపై స్టే ఇవ్వవచ్చు. ఈ అవకాశం వున్నా ఆగమేఘాల మీద అనర్హుడుగా ప్రకటించడంలో రాజకీయ దుమారం చెలరేగుతోంది. అదానీ, మోడీ బంధాలపైన రచ్చ జరుగుతోంది. పార్లమెంటులో చర్చకు విపక్షాలు పట్టుబడుతున్నాయి. అయినా అధికార బిజెపి ససేమిరా అంటూ పార్లమమెంటు విలువైన సమయాన్ని వృధా చేస్తోంది. చర్చను దారి మళ్లించ డానికి ఇప్పుడు రాహుల్ అనర్హత వేటును తెరపైకి తీసుకుని వచ్చింది. నిజానికి రాహుల్ గాంధీపై అనర్హత వేటు గురించి కన్నా కూడా అదానీ వ్యవహారాన్ని కప్పిపుచ్చి కాపాడే పన్నాగాలే ఇక్కడ ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఆదానీతో మోడీకి కానీ బిజెపికి కానీ సంబంధం లేకుంటే దీనిపై చర్చించడానికి ప్రభుత్వానికి పెద్దగా అభ్యంతరం ఉండరాదు. మోడీ ఆశీస్సులు, అనుబంధంతో హఠాత్తుగా ఆకాశానికి పడగలెత్తిన అదానీ వ్యాపార సామ్రాజ్యం హిండెన్‌బర్గ్ నివేదిక తర్వాత ఒక్కసారిగా కుదేలైంది. డొల్ల కంపెనీల నుంచి భారీ సహాయం అందడం వెనక ఎవరున్నారనేది ఇప్పుడు విపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. దీనికి మోడీ కానీ..బిజెపి నేతలు కానీ ఒక్కమాటా మాట్లాడడం లేదు. దేశ భక్తులమని వీరతాళ్లు వేసుకున్న బిజెపి నేతలు ఎవరూ సమాధానం ఇవ్వండ లేదు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదం ఎదర్కొంటున్నదో చెప్పడానికి ఈ అనర్హత ప్రహసనం ఒక్కటే కారణంగా చూడరాదు. అనేకానేక అంశాలు ఉన్నాయి. ప్రధానంగా ఆదానీకి బోలెడు కంపెనీలు ధారాదత్తం చేస్తున్నారు. ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అమ్ముతున్నారు. మోడీ ప్రభుత్వ కక్షపూరిత వైఖరిని ఖండించిన ప్రతిపక్షాలకు ఇంతకన్నా సమయం లేదు. దీనిపై చర్చించాలి. కెసిఆర్ కూడా విపక్షాల ఐక్యతపై మరోమారు చొరవ తీసుకోవాలి. దేశం సమస్యలు ఎదుర్కొంటున్న వేళ విపక్షాలు బాధ్యతగా వ్యవహరించాలి. జిఎస్టీ మొదలు ధరలు, పెట్రో, గ్యాస్ దరలు, దర్యాప్తు సంస్థల పనితీరు తదితర అంశాలపై ఉమ్మడి కార్యాచరణకు దిగాలి. ఉమ్మడి ఎజెండా రూపొందాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. అప్పుడే ప్రజలకు కూడా భరోసా కలుగుతుంది. కేవలం రాహుల సస్పెనష్టన్ కేసును మాత్రమే పట్టుకుని ఒక్కటవుతామనే భావన నుంచి బయటపడాలి. అది కేవం ఓ ప్రాతిపదిక మాత్రమే కావాలి. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలే ఎజెండాగా మారాలి. విపక్షాలు కూడా తమ ఇగోలను పక్కన పెట్టాలి. కూటమి అనగానే తదుపరి ప్రధాని ఎవరన్న చర్చనే ముందుకు వస్తోంది. ఇలాంటి రాజకీయ స్వలాభాలను పక్కన పెడితే తప్ప ప్రజలు నమ్మరు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్"లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## సోమరి రోగం

నక్కకు బాగా ఆకలిగా ఉంది. ఆహారం కోసం మండుటెండలో అడవంతా తిరిగింది. కానీ చిన్న జంతువు కూడా దొరకలేదు. మూడు రోజులుగా ఇదే పరిస్థితి. ఆకలికి తట్టకోలేక మడుగులో నీళ్ళు తాగి కడుపు నింపు కుంటోంది. ఇప్పుడు కూడా అదేపని చేసింది. కాళ్ళీడ్చుకుంటూ చెట్టు నీడకు చేరింది. నిలబడే ఓపిక లేక కింద కూలబడింది.

చెట్టు కొమ్మల మీద గంతులేస్తున్న ఉడుత ఉలిక్కిపడి కిందకు చూసింది. కిందికొచ్చి నక్క నాడిని పరిశీలించింది. సొమ్మసిల్లిందని గమనించింది. ప్రక్కనే ఉన్న మడుగులో మునిగి వచ్చింది. తన కుచ్చుతోకను విదిలించి నక్క ముఖంపై నీటిని చిలకరించింది. అది తేరుకునే లోపు తాను దాచుకున్న ధాన్యం గింజలు తెచ్చింది. నక్క నెమ్మదిగా కళ్ళు తెరిచి ఏదో చెప్పబోయింది " మీరు బాగా నీరసంగా ఉన్నారు. ముందు ఈ నాలుగు గింజలతో ఎంగిలిపడండి" అంది.

గింజల్ని తిని "ఆహా ఎంత రుచిగా ఉన్నాయి. ఇవి నిజంగా ఎంతో




బలమైన ఆహారం. ఈ ఉడుతను మాయమాటలతో బురిడీ కొట్టించి, ఇక్కడే ఉండిపోవాలి. ప్రతిరోజూ ఆహారం వెతుక్కునే బాధ నుండి బయట పడాలి" అనుకుంది నక్క.

"ఇప్పుడు చెప్పండి ఇంత నీరసంగా ఉండి ఒంటరిగా ఎటువెళు తున్నారు?"అడిగింది ఉడుత.

"నా బాధ పగవాడికి కూడా రాకూడదు ఒళ్ళంతా ఒకటే నొప్పి అడుగు తీసి అడుగు వేయలేనంత నీరసంగా ఉంటోంది. ఈ రోగానికి వారం రోజులు కదలకుండా వైద్యం చేయించు కోవాలి. ఏదో నాకు తెలిసిన వైద్యం చేసుకుంటూ మూలికల కోసం ఇంతదూరం వచ్చాను. మూలికలైతే ఆకలి తీర్చలేవు కదా ! " అంటూ కన్నీరు కార్చింది నక్క.

ఉడుతకు జాలి వేసింది." మీ బాధ నాకు అర్థమైంది. ఈ వారం రోజులు ఇక్కడే ఉండి, దొరికిన మూలికలతో వైద్యం చేసుకోండి. మీకు కావాల్సిన ఆహారం నేను తెచ్చిపెడతాను" అని నక్కతో అంది. తన పథకం పారినందుకు నక్క లోలోన సంతోషించింది.

నెల రోజులు గడిచినా నక్క బాధ తీరలేదు. లేని బాధను నటిస్తూ మూలగసాగింది. దానికి సరిపోయినంత ఆహారం తెచ్చిపెట్టడం ఉడుతకు శక్తికి మించిన పనైంది. అయినా ఇచ్చిన మాటకు కట్టుబడి కష్ట పడసాగింది.

ఒక రోజు గింజల్ని ఏరుకొని తిరిగొస్తుంటే తోటి నక్కలతో ఉల్లాసంగా ఊలపెడుతున్న నక్క కనిపించింది. ఉడుత దాన్ని చూచి అవాక్కైంది. నెల రోజులుగా రోగం పేరుతో మోసం చేసిందని గ్రహించింది. దానికి తగిన గుణపాఠం చెప్పాలని నిర్ణయించుకొని ఇంటికి చేరింది.

అప్పుడే ఆహారాన్ని వెతుక్కుంటూ జిరాఫీ అటువైపు వచ్చింది. మిత్రుడైన ఉడుత యోగక్షేమాలు కనుక్కుంది. మాటల మధ్యలో నక్క గురించి చెప్పింది ఉడుత. నక్క పీడ వదిలించుకునే ఉపాయం చెప్పుమని కోరింది. జిరాఫీ దాని చెవిలో ఓ రహస్యం చెప్పి వెళ్ళి పోయింది. అది అటు వెళ్ళగానే, నక్క మూలుగుతూ అక్కడికొచ్చింది. ' జిరాఫీ నీకెలా తెలుసు?" అడిగింది నక్క.

"ఈ జిరాఫీ నా స్నేహితురాలు. తనకు వైద్యం బాగా తెలుసు. ఇప్పటి దాకా నీరోగం గురించే మాట్లాడుకున్నాం. రోగ లక్షణాలను బట్టి ఇది 'సోమరి రోగమని' జిరాఫీ చెప్పింది. ఈ రోగానికి తొక్కుడు ముందు" ఒక్కటే సరైన వైద్యమట!" చెప్పింది ఉడుత. "తొ..తొ.. తొక్కుడు మందా?! అంటే " కంగారుగా అడిగింది నక్క.

"నా మిత్రుడు జిరాఫీ దగ్గర నాలుగు బలమైన వేటకుక్కలు శిష్యరికం చేస్తున్నాయి. అవి నీ కాళ్ళను కదలకుండా అదిమి పట్టుకుంటాయి. జిరాఫీ తన ముందు కాళ్ళతో పైకి లేచి, నీ శరీరంలో నొప్పి ఉన్నచోట బలంగా తొక్కుతుంది. దెబ్బకు నీరోగం తా ! దీన్నే ' తొక్కుడు మందు' అంటారు". చెప్పింది ఉడుత.

ఉడుత మాటల్ని బట్టి తన నాటకం బయటపడిందని గ్రహించింది నక్క. "నా రోగం తగ్గిపోయింది. ఇక వైద్యంతోపనిలేదు." అంటూ జారుకోబోయింది.

నక్క మామ! సోమరి రోగం" తొక్కుడు మందుతో సరి! నమ్మిన వారిని ఎంతో కాలం మోసం చేయలేవని గుర్తుంచుకో. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని సోమరి తనాన్ని వదిలి పెట్టు. కష్టపడి పనిచేయడం నేర్చుకో" హితవు పలికింది ఉడుత. చేసిన తప్పుకు సిగ్గుపడి, క్షమాపణ చెప్పింది నక్క. అప్పటి నుండి దానికి మళ్ళీ ' సోమరి రోగం' రాలేదు.

– డా.పోతగాని సత్యనారాయణ,ఖమ్మం,
9441083763

## దేవాలయంలో గంట ఎందుకు కొడతాం?

పరమాత్మను మేల్కొల్పడానికేనా? అయితే, పరమాత్మ ఎన్నడూ నిద్రించడు. అలాగాకపోతే, మనం వచ్చామని చెప్పడానికా? సర్వం తెలిసిన ఆయనకు ఏమీ చెప్పనవసరం లేదు. ఆయన సన్నిధిలోకి ప్రవేశించడానికి అనుమతి కోరడం కోసమా? అది స్వగృహ ప్రవేశమే కాబట్టి అందుకు అనుమతి పొందాల్సిన అవసరం లేదు. అన్ని వేళలా తనను చేరుకునేందుకు పరమాత్మ మనల్ని ఆహ్వానిస్తూనే ఉంటాడు. మరి అలాంటప్పుడు గంట కొట్టడం ఎందుకు?



గంట మోగే సమయంలో ఉద్భవించే శబ్దాలు పవిత్రతకు సంబంధించిన శబ్దాలు. పరమాత్ముడికి విశ్వజనీయ చిహ్నమైన 'ఓంకారాన్ని' గంటానాదం ఉద్భవింపజేస్తుంది. మంగళాకారుడైన పరమాత్ముడి సాక్షాత్కారాన్ని పొందా లంటే ఈ పవిత్రత అంతః, బాహ్య కరణాల్లో నిక్షిప్తమై ఉండాలి.

అలాగే, సంప్రదాయబద్ధంగా పర మాత్మకు మనం హారతి ఇచ్చే సమ యంలో కూడా గంటానాదాన్ని చేస్తాం. ఇందుకు కంచుగానీ, ఇతర సంగీత పరికరాలను కానీ వినియోగిస్తుంటాం. భక్తిప్రపత్తుల నుంచి, ఏకాగ్రత నుంచి మరియు అంతఃకరణ శాంతి నుంచి భగవత్‌ఆరాధకుడిని దూరం చేయడం లేదా విఘ్నం కలిగించే అపవిత్ర, అసంబద్ధ శబ్దాలు, వ్యాఖ్యల నుంచి ఈ గంటానాదం పరిరక్షిస్తుంది.

## జర్నలిస్టులకు మార్గదర్శి కేశవ పిళ్ళై

### మార్చి 28...పట్టు కేశవ పిళ్ళై వర్ధంతి

దీవాన్ బహదూర్ పట్టు కేశవ పిళ్ళై (అక్టోబరు 8, 1860 – మార్చి 28, 1933) భారతీయ పాత్రికేయుడు, రాజకీయవేత్త, స్వాతంత్ర్య సమరయోధుడు.

పట్టు కేశవపిళ్లే తమిళనాడులోని ఉత్తర ఆర్కాటు జిల్లాలో వేంకటాచలం, సుబ్బమ్మ దంపతులకు 1860, అక్టోబరు 8వ తేదీన జన్మించాడు. మద్రాసులో ఇతని విద్యాభ్యాసం జరిగింది. ఆయన హిందూ పత్రికలో విలేఖరిగా తన వృత్తిని ఆరంభించాడు. అనంతపురం జిల్లా, గుత్తిలో కరెస్పాండెంటుగా ఆయన 1883లో తన 22వ యేట నియమించ బడ్డాడు. గుత్తిలో స్థిరపడటం వలన పట్టు కేశవపిళ్లెను ప్రజలు "గుత్తి కేశవపిళ్లె"గా పిలువ సాగారు.



1893, అక్టోబర్ 4వ తేదీన బ్రిటిష్ సైనికుల అత్యాచారం నుండి యిద్దరు హిందూ మహిళలను రక్షించే క్రమంలో, గుత్తిలోని రైలుగేటు కీపర్ గూళిపాలెం హంపన్న ప్రాణాలొడ్డాడు. ఈ సంఘటనలో బ్రిటిష్ సైనికులు హంపన్నను కాల్చి చంపారు. ఈ సంఘటన గురించి గుత్తి కేశవపిళ్లే హిందూ పత్రికకు వార్త పంపగా అది ప్రముఖంగా ప్రచురింప బడింది. ఈ వృత్తాంత మంతా హిందూ పత్రికలో రావడంతో ఇంగ్లీషు వారు ఆంగ్లేయులకు ఏర్పరిచిన ప్రత్యేకమైన ప్రతిపత్తులతో కూడిన కోర్టులో విచారణ జరిపించారు. అప్పట్లో కేశవపిళ్లే గుత్తిలో సెకెండ్ గ్రేడ్ ప్లీడర్‌గా ప్రాక్టీసు చేసేవాడు. ఈ సంఘటన గురించి బ్రిటిష్ సైనికులకు వ్యతిరేకంగా వాదించాడు. అక్కడ ఉన్న జ్యూరీ వారిలో అధికభాగం ఆంగ్లేయులు, మిగిలిన కొందరు వారిపై జీవనము ఆధారపడిన దుబాసీలు. కోర్టులో ఆ స్త్రీలు వ్యభిచారులని, హంపన్న వ్యభిచరింప జేసే వ్యాపారియని వ్యభిచారం విషయంలో డబ్బు ఎక్కువ తక్కువల్లో తమను కొట్టవచ్చాడని, ఆత్మరక్షణార్థం తాము కాల్చామని వాదించారు. వాదనలు నడుస్తూండగానే ఈ కేసుకు వ్యతిరేకంగా హిందూ పత్రికలో చాలా వార్తలు, అభిప్రాయాలు వచ్చాయి. చివరకు ఈ కేసులో వ్యభిచార వ్యవహారంలో తేడా రావడంతోనే ఈ ఘటన జరిగిందని, హంపన్న అమాయకుడేమీ కాదన్న వ్యాఖ్యలు చేస్తూ ఈ నేపథ్యంలో ఆంగ్ల సైనికుల దోషం ఏమీ లేదని తేల్చి, నిర్దోషులుగా విడిచి పెట్టాయి. ఇది జాత్యహంకారానికి ఉదాహరణ అంటూ హిందూ దినపత్రిక తీవ్రంగా ఖండించింది. స్థానికులు వీరుడైన హంపన్నపై ఇటువంటి ఘోరారోపణ చేయడాన్ని సహించలేక ఓ స్మారక చిహ్నం నిర్మించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారు. దీనికి హిందూ పత్రిక సహకరించి, తమ పత్రిక ద్వారా విరాళాల కోసం ప్రయత్నాలు సాగించింది. గ్రామస్థులు, హిందూపత్రికవారూ విరాళాలిచ్చిన దాతల సహకారంతో హంపన్న స్మారక చిహ్నాన్ని నిర్మించారు. స్మారక సంఘం వారు స్మారక చిహ్నం నిర్మాణానికి తొమ్మిది చదరపు టడుగుల స్థలాన్ని కొనుగోలు చేసి, దానిపై ఏడడుగుల ఎత్తుగల రాతిస్తంభం నిలబెట్టి, దానికి ఓ స్మారక ఫలకాన్ని వ్రాయించి పెట్టారు. చుట్టూ ఆవరణ గోడ కూడా కట్టించారు. ఆ శిలాఫలకంపై ఆంగ్లంలో ఈ క్రింది విధంగా చెక్కారు. Here lie the remains of Goolapalien Hampanna, the Gate keeper, who while defending two Hindu women against a party of European soldiers near the Guntakkal rest camp was shot by one of them on October 4, 1893. He died here on October 5. Raised by European and Indian admirers స్మారకచిహ్నం ఏర్పాటు, తమకు అవమాన కరమని కొందరు బ్రిటీష్ అధికారులకు తోచి, స్థల విక్రయం రద్దుచేయాలని ప్రయత్నించారు. కాని వ్రాయించిన దస్తావేజు విస్పష్టముగా నుండడం, దానిలో కూడా స్థలం కొనుగోలు స్మారక చిహ్నం నెలకొల్పేందుకే నన్న సంగతి వ్రాసి వుండడం కారణాలతో ఏమీ చేయలేక పోయారు. డిప్యూటీ పోలీస్ ఇన్స్పెక్టర్ జనరల్ సూపరింటెండెంట్ అయిన లెగ్గట్ ఈ స్మారక చిహ్నాన్ని చూసి చాలా ఆగ్రహించారు. దీనిని ఎలాగైనా తొలగించాలని సిఫారసు చేస్తూ చెన్నపట్టణ ప్రభుత్వం వారికి వ్రాశారు. గుత్తి విలేఖరి యైన కేశవపిళ్లెపై రాజద్రోహ నేరం కింద కేసు నమోదు చేయాలని ప్రయత్నాలు చేశారు. ఐతే ఇవేవీ జరగలేదు. మద్రాసు గవర్నర్ వెన్లక్ ప్రభుత్వం హంపన్న స్మారక చిహ్నం ఏమీ చేయరాదన్న ఉత్తర్వు చేసింది. ఈ సంఘటనతో హంపన్నతో పాటుగా గుత్తి కేశవపిళ్లే కూడా ప్రజల మనసుల్లో స్థానం సంపాదించాడు.

హంపన్న వృత్తాంతంతో ఆయనను స్థానిక ప్రభుత్వం గుర్తించి అనంతపురం, కర్నూలు, బళ్ళారి జిల్లాలకు జిల్లా బోర్డు సభ్యుడిని చేసింది. 1916-17లో ఇతడు కాంగ్రెస్ సభ్యునిగా చురుగ్గా పని చేశాడు. మద్రాసు శాసన మండలి సభ్యునిగా ఎన్నుకో బడ్డాడు. ఆయన గుత్తి తాలూకా బోర్డు ఉపాధ్యక్షుడిగా కూడా పని చేశాడు. మద్రాసు ఫారెస్ట్ సభ్యుడిగా సేవలను అందించాడు. శ్రీలంకలోని భారతీయ వర్తకుల కోరిక మేరకు అక్కడికి వెళ్లి అక్కడి పరిస్థితులను పరిశీలించి ఒక నివేదికను సమర్పించాడు. 1885లో బొంబాయిలో జరిగిన స్వాతంత్ర్యోద్యమ ప్రథమ మహాసభకు అయన హాజరయ్యాడు.

కేశవ పిళ్ళై గుత్తి నగరపాలికకు ఎన్నికై, నగర పాలిక సభ్యుడుగా పనిచేశాడు. చివరకు ఆయన నగర పాలికలకు ప్రాతినిధ్యం వహించడానికి మద్రాసు శాసన మండలికి ఎన్నికయ్యాడు.

కేశవ పిళ్ళై తన తొలినాటి నుండి రాజకీయాల్లో ఆసక్తి చూపాడు. 1885, డిసెంబరు 28న బొంబాయిలో జరిగిన తొలి భారత జాతీయ కాంగ్రెసు సమావేశంలో, గుత్తి పట్టణ ప్రతినిధిగా పాల్గొన్నాడు. ఆ తర్వాత మరింత తీవ్రవాద పద్ధతులను అవలంబించి కొన్నిసార్లు జైలుకు కూడా వెళ్ళాడు. ఆయన జస్టిస్ పార్టీని, ద్రవిడ ఉద్యమాన్ని గట్టిగా వ్యతిరేకించాడు.

కేశవ పిళ్ళై మద్రాసు శాసన మండలిలో చాలాకాలం పాటు పనిచేశాడు. సభలో అనేక సంస్కరణా ప్రతిపాదనలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుంది. పానగల్ రాజా ప్రభుత్వం ఆమోదించిన జైలు మార్గదర్శకాలు, జైలు కమిషన్ యొక్క ప్రధాన రచయిత పిళ్ళై. మద్రాసు అటవీ కమిషన్ సృష్టికర్త కూడా ఆయనే. ఆ తర్వాత కేశవ పిళ్ళై శాసనమండలి ఉపాధ్యక్షుడిగా కూడా ఎన్నికై, ఆ హోదాలో కొంతకాలం పని చేశాడు.

ఆయన సేవా దృక్పథాన్ని గుర్తించి అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఇతడిని రావు బహద్దూర్ బిరుదుతో సత్కరించింది.



-ఆర్కె సంగనభట్ల
9440595494

## సహారా మెచురిటీ పేమెంట్స్ రాక ఖాతాదారుల ఇబ్బందులు

**పరివార్‌తో పరేషాన్**

**చిరు వ్యాపారుల బతుకు ఛిద్రం**

**ఖాతాదారులంతా పేద బడుగు బలహీన వర్గాల వారే**

**ఏజెంట్ల పరిస్థితి ముందు నుయ్యి వెనక గొయ్యిలా ఉంది**

**పలువురు ఏజెంట్ల ఇంటిముందు ఖాతాదారుల ఆందోళన**

**"సంస్థ" ఉద్యోగి నిర్లక్ష్య వైఖరి**

భీమదేవరపల్లి మార్చి 27 (ప్రజామంటలు): సహారా పరివార్ ఇండియా ఒకప్పుడు భారతదేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా పేరు పొందిన గొప్ప సంస్థ.

**గతమెంతో ఘనం:**

విమానయాన సంస్థలు, క్రికెట్, పెద్ద పెద్ద హొటల్స్ ఇలా ఎన్నో ఎన్నో వేలకోట్ల రూపాయల ఆస్తులు కలిగి ఉన్న ఈ సంస్థ ప్రస్తుతం పరేషాన్ చేస్తుంది. పేద, బడుగు, బలహీన, మధ్యతరగతి వర్గాల జీవితాలతో ఛీట్ చేస్తుంది. ఖాతాదారులంతా బడుగు బలహీన వర్గాల వారే. చిరు వ్యాపారులు చిన్న చిన్న మొత్తాలలో పొదుపు చేసి అవసరాలకు ఉపయోగ పడతాయని రోజువారీగా పైసకు పైస కూడబెట్టి సహారా సంస్థలో చిట్టీలు వేశారు. గడువు పూర్తి అయినప్పటికీ కూడా పెట్టిన డబ్బు తిరిగిరాక పోవడంతో మధ్యతరగతి కుటుంబాలు నానా ఇబ్బందులు పడుతున్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని చాలామంది ఖాతాదారులకు లక్షల రూపాయలు రావాల్సి ఉండగా, సమయం దాటి సంవత్సరాలు గడిచినప్పటికీ వాయిదాల మీద వాయిదాలతో సతమతం చేస్తున్నారు. ఖాతాదారులకు డబ్బులు ఇవ్వకుండా పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారు. ఇదేమిటని ప్రశ్నిస్తే "సంస్థ" ఉద్యోగి నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారు. ఇంకా దబాయిస్తే మీ దిక్కున్న చోట చెప్పుకొండి అని బెదిరింపులు.

**ఏజెంట్లతో కోట్ల వ్యాపారం:**

మండల కేంద్రానికి చెందిన ఓ బ్రాంచ్ లో దాదాపు సుమారుగా 800 మంది ఏజెంట్లు కోట్ల రూపాయల టర్నోవర్ తో డిపాజిట్లు చేస్తున్నారు. కానీ ఈ రోజు ఏజెంట్ల ఇంటిముందు ఖాతాదారులు వెళ్లి గొడవలు చేస్తున్న పరిస్థితి. దీనితో ఏజెంట్లు ఆఫీసు చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం. మింగలేని, కక్కలేని స్థితిలో ఏజెంట్లు ఉన్నారు.




**కొత్త కొత్త స్కీములతో డిపాజిట్ల సేకరణ:**

అయినను కొత్త కొత్త స్కీములు పెట్టి, ఇంకా జనాన్ని ఆకర్షిస్తూ డిపాజిట్ చేయించు కుంటున్నారు. ఇది తెలియని జనం వారి మాటలు నమ్మి లక్షలకు లక్షలు డిపాజిట్ చేస్తూ చేస్తున్నారు.

**భవిష్యత్ అవసరాల కోసం...**

పిల్లల చదువుల కోసం, వివాహాల కోసం, గృహ నిర్మాణాల కోసం, వ్యాపార అభివృద్ధి కోసం ఇలా ఎన్నో పనుల కోసం వారి సంపాదనలో కొంత దాచుకొని అవసరాలు తీర్చుకుందాం అనుకుంటే అది కాస్త ఆవిరైపోతున్నది. అయినప్పటికీ సహారా సిబ్బంది మాత్రం జనాల చేత డిపాజిట్ చేయిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే సహారా పరివార్ కు లక్షల కోట్ల ఆస్తులు ఉన్నాయని త్వరలో తిరిగి వస్తాయని అందుకే సమయం దాటిపోయినప్పటికీ వడ్డీతో సహా చెల్లిస్తామని చెప్పుకొస్తున్నారు. అసలుకే ఎసరు లేదు కొసరు వడ్డీ ఎవరికీ కావాలని లబ్ధిదారులు లబోదిబో మంటున్నారు. అవసరానికి పనికిరాని డబ్బులు ఎప్పుడు వస్తే అప్పుడు మా అవసరాలు తీరుతాయా అని ఏజెంట్లు, ఖాతాదారులు వారి గోడును ప్రజామంటలు ముందు వ్యక్తపరుస్తున్నారు.

**ఏజెంట్ల ఇంటి ముందు ఖాతాదారుల ఆందోళన:**

ఖాతాదారులు ఏజెంట్లకి ఇంటికి వెళ్లి డిపాజిట్ సమయం దాటిన తర్వాత కూడా ఎందుకు ఇవ్వడం లేదని ఆందోళన చేస్తున్నారు. ఏజెంట్లు ఆస్తులన్నీ సుప్రీంకోర్టు ఆధీనంలో ఉన్నాయని సమాధానం ఇస్తున్నారు. కానీ సమయానికి, అవసరాలకు డబ్బులు అందక ఖాతాదారులు ఆందోళన చెందుతున్నారు. సరైన సమయానికి డబ్బులు అందక బలహీన వర్గాలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొంది.

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించాలి**

ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి పాత కస్టమర్లకు పూర్తిగా డబ్బులు చెల్లించే వరకు, కొత్త డిపాజిట్లు స్వీకరించకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు. సహారా పరివార్ ఇండియా సిబ్బంది మాటలు నమ్మి మళ్ళీ డిపాజిట్ చేస్తే అవి సమయానికి అందక, ఎన్నో పేద, బడుగు బలహీన వర్గాలు, చిరు వ్యాపారుల కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని పలురు డిపాజిట్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిరు వ్యాపారులు చిన్నచిన్న దుకాణా దారులు, రోడ్లపై కూరగాయలు, పండ్లు, పూలు అమ్ముకుంటూ జీవనం కొనసాగించే కడు పేదవారు రోజువారిగా చిట్టీలు వేసి సహారా ఇండియా పరివార్ గ్రూపులో చిన్న మొత్తాలలో దినసరి వచ్చిన వేతనంలో కొంత డబ్బులు డిపాజిట్ చేస్తున్నారు. ఇప్పుడు ఏజెంట్ ను అడిగితే సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఏజెంట్లు ఉన్నారు.

**కొస మెరుపు:**

దీనంతటికీ కారణం సహారా గ్రూప్ నిర్వహణలోని నాలుగు పరపతి సహకార సంఘాల పైన నిధుల దుర్వినియోగం ఆరోపణలు ఉన్నాయి. ఈ సంస్థ పెట్టుబడులపై ఆర్థిక నేరాల దర్యాప్తు సంస్థతో దర్యాప్తు జరిపించాలని సహకార సంఘాల కేంద్ర రిజిస్ట్రార్ (సిఆర్ సిఎస్) ప్రభుత్వాన్ని కోరారు. నిబంధనలకు విరుద్ధంగా సహారా గ్రూప్ కంపెనీ డిపాజిట్స్ స్వీకరించినట్లు తెలిపింది.

ఈ నేపథ్యంలో ఆరోపణలకు తేల్చేందుకు ఎస్ఎఫ్ఐఓతో దర్యాప్తు జరిపించాలని ప్రభుత్వాన్ని సిఆర్సిఎస్ కోరారు. గతంలోనే ఈ ఆరోపణలను సహారా గ్రూప్ కొట్టేయడం కొసమెరుపు.

# మహారాష్ట్ర వేదికగా బిజెపికి సవాల్

### తెలంగాణ రైతు పథకాలపై చర్చకు ఆస్కారం
### దమ్ముంటే అమలు చేయాలన్న కెసిఆర్
### లోహ సభతో మరాఠ్వాడాలో బిఆర్‌ఎస్‌కు ఆదరణ

హైదరాబాద్,మార్చి27(ప్రజామంటలు): బిఆర్ఎస్ స్థాపించిన తరవాత మహారాష్ట్రలో కెసిఆర్ నిర్వహించి మలి సభ భారీ విజయం సాధించింది. దీంతో అక్కడి, ఇక్కడి బిఆర్ఎస్ నేతల్లో ఉత్సాహం నింపింది. తెలంగాణ సరిహద్దు ప్రాంతమైనా మహారాష్ట్రలో మెల్లగా అగ్గి రాజేయడం ద్వారా బిఆర్ఎస్ చర్చకు తెరలేపింది. అంతేగాకుండా మహారాష్ట్ర వేదికగా బిజెపికి సవాల్ విసిరినట్లు అయ్యింది. తెలంగాణ పతకాలను ప్రస్తావి స్తూ వాటిని అమలు చేసే దమ్ముందా అని కెసిఆర్ ప్రశ్నించారు. ఇది ఓ రకంగా బిజెపి పాలకులకు సవాల్ కానుంది. ప్రజల్లో చర్చకు రానుంది. కంధార్ లోహాలో ఆదివారం బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహించిన రెండో సభతో ప్రత్యా మ్నాయం తామే అన్న చర్చకు తెరతీసారు.ప్రలోభాలను, పోలీసుల ఆంక్షల్ని దాటి అశేషంగా జనం తరలి రావడం విశేషం. ఓరకంగా చెప్పాలంటే జనం కేసీఆర్‌కు నీరాజనం పలికారు. అంబేద్కర్ జన్మించిన నేలన దళితబంధు లాంటి పథకం ఎందుకు అమలు కావడం లేదన్న ప్రశ్నను సంధించారు. గోదావరి, కృష్ణా నదుల పురిటిగడ్డపై కరువు ఎందుకు తాండవిస్తున్నదని అంటూ విసిరిన ప్రశ్నలు ప్రజలను ఆలోచనల్లో పడేశాయనే చెప్పాలి. ఓ రకంగా ఇది బిజెపి గడ్డపై ఆ పార్టీకి విసిరిన రాజకీయ సవాల్‌గా చూడాలి. తెలంగాణ తరహాలో మహారాష్ట్రలో కూడా రైతుబంధు సహా రైతు పథకాలను
అమలు చేయాలన్న డిమాండ్‌తో ప్రజల్లో చర్చకు పెట్టారు. బిజెపి ఏలుబడిలో ఉన్న ప్రభుత్వానికి ఇది సవాల్ కానుంది. ఎకరానికి 10వేల చొప్పున రైతుబంధు, నాణ్యమైన 24గంటల కరెంటు ఫ్రీగా ఎందుకు ఇవ్వరని కూడా ప్రశ్నించారు. రూ.5లక్షల రైతు బీమా అమలు చేయాలన్నారు. పండిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ఉచితంగా నాణ్యమైన 24 గంటల ఉచిత కరెంటును మేం ఇస్తున్నాం. మీరెందుకు ఇవ్వరు? రైతులకు ప్రాజెక్టుల నుంచి ఉచితంగా సాగునీటిని అందిస్తున్నాం. అదే పని ఇక్కడ చేసి చూపగలరా?తెలంగాణలో రైతులు ఏ కారణం వల్ల మరణించినా వారి కుటుంబాలు రోడ్డున పడకుండా ఉండేందుకు, వారి కుటుంబాలు నిలదొక్కుకునేందుకు రూ.5 లక్షల రైతుబీమా



ఇస్తున్నాం. రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. తెలంగాణవ్యాప్తంగా దాదాపు 7వేల కొనుగోలు కేంద్రాలు తెరిచాం. మహారాష్ట్రలోనూ ఈ పద్ధతిని అమలు చేయగలరా అని ప్రశ్నించారు. రైతులతో కలిసి పోరాటం చేస్తూనే ఉంటాను. రైతుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదు. మహారాష్ట్రలో ప్రతి ఎకరానికీ నీళ్లు అందేవరకు బీఆర్ఎస్ విశ్రమించదని కూడా హామీ ఇచ్చారు. దళితవర్గాల అభ్యున్నతే ధ్యేయంగా దళిత బంధు పథకాన్ని తెలంగాణలో తీసుకొచ్చారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షలు ప్రభుత్వమే ఉచితంగా ఆర్థిక సహాయం చేస్తున్నది. దళితులు వారి ఇష్టానుసారం వ్యాపారాలు చేసుకోవచ్చు. తద్వారా వారు శాశ్వతంగా ఆర్థికంగా నిలదొక్కుకొనే అవకాశం కల్పించాం. ఎటువంటి బ్యాంకు లింకేజీ లేకుండా ప్రభుత్వమే దళితులకు అండగా నిలిచింది. మహారాష్ట్రలోనూ దళితబంధు పథకాన్ని తీసుకురండి. దళితులు అద్భుతంగా పురోగమించటానికి మీరు చర్యలు తీసుకోండిని కోరారు. అలాగే కాంగ్రెస్ పాలనకు, ఇప్పుడు బీజేపీ పాలనకు ఏమైనా తేడా ఉన్నదా? మన జీవితాలేమైనా మారాయా? అనేది ఆలోచించా లన్నారు. దేశంలో మహారాష్ట్రతో సహా అనేక ప్రాంతాల్లో 361 బిలియన్ టన్నుల బొగ్గు ఉంది. ఈ నిల్వలతో యావత్తు దేశానికి నాణ్యమైన విద్యుత్తును నిరంతరాయంగా 125 ఏండ్లపాటు ఇవ్వవచ్చు. కానీ ఎందుకు విద్యుత్తు ఇవ్వడం లేదు? భగవంతుడు పుష్కలమైన నీళ్లు, బొగ్గు ఇచ్చారు. కానీ రైతులకు అవీ ఎందుకు అందడం లేదు? గోదావరి, కృష్ణా నదులు మహారాష్ట్ర నుంచే వెళ్తాయి. కానీ ఇక్కడ తాగునీరు ఇంటింటికీ అందదు. సాగునీరు దొరకదు అన్నటువంటి ప్రశ్నలతో ప్రజల్లో ఆలచన రేకెత్తించారు. దేశంలో 41 కోట్ల ఎకరాలకు సరిపోను పుష్క లమైన నీరు ఉన్నది. దేశంలోని నదుల్లో 70 వేల టీఎంసీల నీరు ప్రవహిస్తున్నది. ఇందులో కేవలం 19 వేల టీఎంసీల నీటిని మాత్రమే మనం వినియోగించు కుంటున్నాం.


మిగిలిన 50వేల టీఎంసీలు మన కండ్ల ముందే సముద్రంలో కలుస్తున్నాయి. మన అవసరాలకు మించి నీళ్లున్నా మన రైతులు ఎందుకు నీటి కోసం తిప్పలు పడాలి? ఎందుకు వంచనకు గురికావాలన్న ప్రశ్నలు సంధించారు. మొత్తంగా మహారాష్ట్రలో ఒక చర్చను అయితే పెట్టారు. దాని ప్రభావం ఎలా ఉంటుందన్నది ముున్ముందు తెలుస్తుంది. కెసిఆర్ పర్యటన మాత్రం బిజెపికి సవాల్ లాంటిదనే చెప్పాలి. కంధార్-లోహా సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగాన్ని స్థానిక ప్రజలు ఆద్యంతం ఆసక్తిగా ఆలకించారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ పరిస్థితులు, పార్టీల ద్వంద్వ విధానాలను కేసీఆర్ పూసగుచ్చినట్టుగా వివరించారు.



## తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

### ప్రజల గుండె చప్పుడు అన్న మంత్రి
### విపక్షాల గుండెల్లో గుబులు రేపాలి: జగదీశ్ రెడ్డి

యాదాద్రి,మార్చి27 (ప్రజామంటలు): బీఆర్ఎస్ పార్టీని తిరుగులేని శక్తిగా రూపొందించాలని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పార్టీ క్యాడర్‌కు, లీడర్లకు పిలుపునిచ్చారు. గులాబీ జెండా అంటేనే విపక్షాల గుండెల్లో గుబులు రేకిత్తించేలా ముందుకు సాగాలాని గులాబీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ పరిధిలోని బీబీనగర్ మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ



సదస్సుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ÷ళ్లె శేఖర్ రెడ్డి, గోలి ప్రణీతా పింగళ్ రెడ్డి, యంపీపీ సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఆర్. శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్‌ను చూసి మోదీ / గ్యాంగ్‌కు భయం పట్టుకుందన్నారు. అందుకే ఎమ్మెల్సీ కవితపై కేసులు పెట్టి, మంత్రి కేటీఆర్‌పై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీజేపీ కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రతి ఒక్కరికీ వివరించాలని మంత్రి కోరారు. 'గులాబీ పార్టీ లేకుంటే వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ వచ్చి ఉండేదా..? వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా రైతు బంధు పథకం అమలులోకి వచ్చేదా..? కళ్యాణాలక్ష్మి,షాదీ ముబారక్‌ల పేరుతో ఇంతటి పారదర్శకంగా ఆడపిల్లల పెండ్లిళ్లకు ఆర్థిక సాయం అందేదా..? నల్లాల దగ్గర ఎలాంటి గలాటా లేకుండా మిషన్ భగీరథ నీళ్లు అందేవా..?' అని మంత్రి ప్రశ్నించారు. పార్టీని పటిష్టం చేసుకోవడానికి గ్రామ సభలతో సరిసమానంగా పార్టీ సమావేశాలు నిర్వహించాలని, అలా నిర్వహించగలిగినప్పుడే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం ప్రజల్లోకి వెళ్తాయని మంత్రి అన్నారు. అందుకే ఆత్మీయ సదస్సు లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులు ఇచ్చే సందేశం ప్రజల్లోకి చేరేలా గులాబీ శ్రేణులు కృషి చేయాలని కోరారు.

## మల్కాజ్ గిరిలో దారుణం

### చెత్త సేకరించే ఆటో కిందపడి చిన్నారి మృతి

హైదరాబాద్,మార్చి27(ప్రజామంటలు): మల్కాజ్ గిరిలో దారుణం జరిగింది. మౌలాలి డివిజన్ ఆర్టీసీ కాలనీలో చెత్త సేకరించే ఆటో కింద పడి 16 నెలల చిన్నారి మృతి చెందింది. చెత్త సేకరించే ఆటో ఆగి ఉండగా వెనక నుంచి వచ్చిన చిన్నారి ఆటో కింద పడింది. ఆటో ఒక్కసారిగా వెనకాల ఉన్న చిన్నారి మీదకు ఎక్కింది. ఆటో డ్రైవర్ ఈ విషయం గమనించే లోపే చిన్నారి ప్రాణలు కోల్పోయింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టు మార్టం కొరకు చిన్నారి మృతదేహాన్ని గాంధీకి తరలించారు. చిన్నారి మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. 16 నెలల చిన్నారిపై నుంచి చెత్త బండి చక్రాల కింద పడి నలిగిపోవటం స్థానికులను ఆవేదనకు గురి చేసింది. వాహనాలు వెళ్లే సమయంలో ముందూ వెనకా చూసుకోవాలని.. ముఖ్యంగా కాలనీల్లో తిరిగే సమయంలో పిల్లలు రోడ్లపై ఆడుకుంటూ ఉంటారని.. వాహనాలదారులు జాగ్రత్తగా చూసుకోవాలని కోరుతున్నారు. మొన్నటికి మొన్న కారు రివర్స్ చేస్తూ.. ఆ కారు కింద పడి ఓ చిన్నారి చనిపోయిన ఘటన మరువక ముందే.. మౌలాలిలో చెత్త బండి కింద పడి ఓ చిన్నారి చనిపోవటాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోతున్నారు

## ఏప్రిల్ 5, 6 తేదీల్లో తుంబుర తీర్థం

### భక్తుల రాకుకు అనుగుణంగా ఏర్పాట్లు

తిరుమల,మార్చి27(ప్రజామంటలు): తిరుమల శేషాచల అడవుల్లో ప్రముఖ తీర్థాల్లో ఒకటైన తుంబురు తీర్థముక్కోటికి ఏప్రిల్ 5, 6 తేదీల్లో విశేషంగా విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని టిటిడి ఈవో ఎవి.ధర్మారెడ్డి అధికారుల ను ఆదేశించారు. తుంబురు తీర్థానికి ఏప్రిల్ 5న ఉదయం 6 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, 6వ తేదీన ఉదయం 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు భక్తులను అనుమతించనున్నట్లు తెలిపారు. పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అన్నప్రసాదాలు అందించాలని, అదేవిధంగా ప్రథమ చికిత్స కేంద్రాలు, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని సూచించారు. భక్తులు భోజనం చేసేందుకు వీలుగా పాపానాశనం నుండి తాగునీటి కొళాయిలు, మార్గమధ్యంలో రోప్‌లు ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా భక్తులకు ఇబ్బంది లేకుండా అవసరమైన సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కువ దూరం నడవాల్సింది వస్తుంది కావున గుండె సమస్యలు, స్థూలకాయం ఉన్నవారు తగిన జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. భక్తులు వంట సామగ్రి, కర్పూరం, అగ్గిపె÷-టటెలు తీసుకువెళ్ళకుండా రేడియో అండ్ బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికప్పుడు ప్రకటనలు చేసేలా సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. పోలీసుశాఖ, అటవీశాఖ, టిటిడి విజిలెన్స్ విభాగం సమన్వయంతో పాపవినాశనం నుండి తుంబురు తీర్థం వరకు అక్కడక్కడ భద్రతా సిబ్బందిని వుంచి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సేవలందించేందుకు శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలన్నారు.

### హాట్ కేకుల్లా అమ్ముడయిన
## ప్రత్యేక దర్శనం టిక్కెట్లు

తిరుమల,మార్చి27(ప్రజామంటలు): తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఏప్రిల్ నెలకు సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టిటిడి సోమవారం ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. ఏప్రిల్ నెలకు సంబంధించిన 3.26 లక్షల టికెట్లను పెట్టిన గంటన్నర వ్యవధిలోనే మొత్తం టికెట్లను యాత్రికులు బుక్ చేసుకున్నారు. వేసవి సెలవుల నేపథ్యంలో ఏప్రిల్ నెల కోటా టికెట్లకు భారీ ఎత్తున డిమాండ్ ఉండే అవకాశం ఉందని ముందే అంచనా వేశారు. అయితే, గతంలో 45 నిమిషాల లోపు కూడా మొత్తం కోటా టికెట్లు బుక్ చేసుకున్న సందర్భాలు లేకపోలేదు.

## లక్షద్వీప్ ఎంపి కేసులో నేడు విచారణ

### లోక్‌సభ సభ్యత్వం పునరుద్ధరించాలని కేసు




న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు): లక్షద్వీప్‌కు చెందిన ఎన్సీపీ నేత ఎంపీ మహమ్మద్ ఫైజల్ కేసును సుప్రీంకోర్టు మంగళవారం విచా రించ నుంది. ఓ కేసులో అతడికి పదేళ్ల జైలుశిక్ష పడింది. అయితే ఆ కేసులో ఎంపీ ఫైజల్‌ను అన ర్హుడిగా లోక్‌సభ సచివాలయం ప్రకటిం చింది. ఆ కేసు తీర్పుపై కేరళ హైకోర్టు స్టే ఇచ్చింది. అయితే అనర్హత వేటును సవాల్ చేస్తూ ఫైజల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసును మంగళవారం విచారించనున్నట్లు ఇవాళ అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. సీజేఐ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నర్సింహా, జేబీ పర్దివాలాలతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించనున్నది. సీనియర్ అడ్వకేట్ ఏఎం సింఘ్వీ.. లక్షద్వీప్ ఎంపీ జైల్ తరపున కోర్టులో వాదించనున్నారు. హైకోర్టు స్టే ఇచ్చినా లోక్‌సభలో మాత్రం ౖజైల్‌ను మళ్లీ ఎంపీగా నియమించడంలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. హత్యాయత్నం కేసులో స్థానిక కావరాటి కోర్టు జనవరి 11వ తేదీన ఎంపీ జైల్‌కు శిక్ష విధించింది. అయితే ఆ రోజు నుంచి ఆయన లోక్‌సభ సభ్యత్వం రద్దు అయినట్లు సెక్రటేరియేట్ తన నోటిఫికేషన్‌లో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో వర్గ రాజకీయాల రచ్చ

### జంగాను సస్పెండ్ చేస్తున్నట్లు నాయిని ప్రకటన
### నాయిని తీరుపై మండిపడ్డ జంగా రాఘవరెడ్డి

హనుమకొండ,మార్చి27(ప్రజామంటలు): తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో వర్గ రాజకీయాలు రోజురోజుకూ మరింత పెరుగుతున్నాయి. మరో కొత్త వివాదం తెరపైకి వచ్చింది. వరంగల్ కాంగ్రెస్ రాజకీయాలు మరోసారి రచ్చకెక్కాయి. జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ... హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి లేఖ రాశారు. జంగా రాఘవ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్టు లేఖను అధిష్టానానికి పంపుతున్నట్లు వెల్లడించారు. రాఘవరెడ్డి సస్పెన్షన్ ను పార్టీ ఆమోదించకపోతే కీలక నిర్ణయం తీసుకుంటానని నాయిని రాజేందర్ రెడ్డి వెల్లడించారు. అధిష్టానానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని నాయిని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ లో రాజకీయాలు రచ్చకెక్కాయి. జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ హనుమకొండ డీసీసీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి లేఖ విడుదల చేశారు. జంగా రాఘవరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు అధిష్టానానికి లేఖ పంపారు. జంగారాఘవరెడ్డి సస్పెన్షన్‌ను పార్టీ ఆమోదించకపోతే కీలక నిర్ణయం తీసుకుంటామని నాయిని రాజేందర్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాఘవరెడ్డిపై అధిష్టానానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నాయిని వెల్లడించారు. జనగామ డీసీసీ అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి కొంతకాలంగా కాంగ్రెస్ నుంచి వరంగల్ పశ్చిమ టికెట్‌ను ఆశిస్తున్నారు. మరోవైపు హనుమకొండ జిల్లా అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి కూడా ఇదే టికెట్‌ను కోరుతున్నారు. ఇదే విషయాన్ని ఇద్దరు కూడా బహిరంగంగా ప్రకటన చేస్తున్నారు. నాయిని రాజేందర్ ఒకడుగు ముందుకు వేసి ఏకంగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్ర సభలోనే ప్రకటించుకున్నారు. అయితే ఈ మధ్య హనుమకొండ జిల్లాలోని కాజీపేటలోని డివిజన్లలో జంగా రాఘవరెడ్డి పాదయాత్ర చేస్తున్నారు. అయితే తన అనుమతి



లేకుండా, పార్టీ అనుమతి లేకుండా ఎలా పాదయాత్ర చేస్తారని నాయిని ప్రశ్నిస్తూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ క్రమంలోనే వరంగల్ పశ్చిమ టికెట్ తనదే అని అందుకు నాయిని మద్దతు కూడా ఉందంటూ జంగా రాఘవరెడ్డి ఇటీవల కీలక ప్రకటన చేశారు. ఈ వ్యాఖ్యలపై నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. జంగారాఘవరెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు టీపీసీసీకి లేఖ రాశారు. దీన్ని టీపీసీసీ ఆమోదిస్తుందని భావిస్తున్నానని లేని పక్షంలో కీలక నిర్ణయం తీసుకుంటానని నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. నాయిని వ్యాఖ్యలపై జంగా రాఘవరెడ్డి ఈరోజు 3 గంటలకు మీడియా సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం అందించారు. జంగారాఘవరెడ్డి మీడియా సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## వైఎస్ వివేకా హత్య కేసు దర్యాప్తులో ఆలస్యం

### విచారణ ఇంకెంతకాలం అంటూ సుప్రీం ఆగ్రహం

న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు): మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో సీబీఐ విచారణ తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ రిపోర్టులో ఎక్కడ చూసినా రాజకీయ వైరం అని మాత్రమే రాశారని చెప్పింది. విచారణ అధికారిని మార్చాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేసింది. కేసు దర్యాప్తు వేగంగా సాగడం లేదని.. దర్యాప్తు అధికారిని మార్చాలని కోరుతూ.. ఈ హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులసమ్మ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. తులసమ్మ దాఖలు చేసిన పిటిషన్‌పై గత సోమవారం సుప్రీంకోర్టు విచారించింది. దర్యాప్తు పురోగతిపై సీల్డ్ కవర్‌లో నివేదిక అందించాలని సీబీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. దర్యాప్తు అధికారి సరిగానే విచారణ చేస్తున్నారని గత వారం సుప్రీంకోర్టుకు సీబీఐ తరఫు అదనపు సొలిసిటర్ జనరల్ నటరాజన్ తెలిపారు. విచారణ సందర్భంగా.. వివేకా హత్య కేసు దర్యాప్తు ఆలస్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది.

గత సోమవారం వాదనల సందర్భంలో.. వివేకా హత్య కేసు దర్యాప్తు ఎందుకు పూర్తి చేయడం లేదని కోర్టు సీబీఐని ప్రశ్నించింది. దర్యాప్తు అధికారి విచారణను ఎందుకు జాప్యం చేస్తున్నారని అడిగింది. విచారణ త్వరగా ముగించలేకపోతే మరో దర్యాప్తు అధికారిని ఎందుకు నియమించకూడదని ప్రశ్నించింది. దర్యాప్తు వేగంగా సాగటం లేదని.. దర్యాప్తు అధికారులు మార్చాలని కోరుతూ వివేకా హత్య కేసులో ఏ5 నిందితుడిగా ఉన్న శివశంకర్ రెడ్డి భార్య తులశమ్మ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ నిర్వహించిన సర్వోన్నత న్యాయస్థానం.. వివేకా హత్య కేసును ఇంకా ఎంత కాలం విచారణ చేస్తారని ప్రశ్నించింది. కేసు అంతా... రాజకీయ దురుద్దేశ్యంతో కూడినదేనని రిపోర్ట్‌లో రాశారని జస్టిస్ ఎంఆర్ షా పేర్కొన్నారు. హత్యకు గల ప్రధాన కారణాలు, దాని వెనుక ఉన్న ఉద్దేశాలు బయటపెట్టాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణాధికారిని మార్చాలని.. లేదా ఇంకో అధికారిని నియమించాలని ఆదేశాలు జారీ చేసింది. అలాగే ఇప్పుడున్న అధికారి కూడా కొనసాగుతారని తెలిపింది. సీబీఐ దాఖలు చేసిన



సీల్డ్ కవర్ నివేదిక ఆసాంతం చదివామని ధర్మాసనం పేర్కొంది. సీబీఐ తీరుపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ రిపోర్టులో ఎలాంటి పురోగతి లేదని అసహనం వ్యక్తం చేసింది. తదుపరి దర్యాప్తు పేరుతో ఎంతకాలం సాగదీస్తారని ధర్మాసనం నిలదీసింది. విచారణ అధికారిని మార్చాలని ఆదేశించింది. అయితే రామ్ సింగ్‌ను మాత్రం కొనసాగించాలని తెలిపింది. స్టేటస్ రిపోర్టులో ఎక్కడ చూసినా రాజకీయ వైరం అని మాత్రమే రాశారని.. విస్తృత స్థాయిలో ఉన్న కుట్ర గురించి ఏమాత్రం దర్యాప్తు చేసినట్టు లేదని అసహనం వ్యక్తం చేసింది. మెరిట్స్ మీద ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వడం లేదని తెలిపింది. సీబీఐ డైరక్టర్ నుంచి తగిన ఆదేశాలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది.

## సుష్మా తనయ రాజకీయ ప్రవేశం

### ఢిల్లీ బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్‌గా నియామకం

న్యూఢిల్లీ,మార్చి27(ప్రజామంటలు): కేంద్ర మాజీమంత్రి దివంగత సుష్మాస్వరాజ్ కుమార్తె మన్సూరి స్వరాజ్ సోమవారం రాజకీయ రంగప్రవేశం చేశారు. కేంద్ర విదేశాంగ శాఖ మాజీ మంత్రి అయిన సుష్మాస్వరాజ్ వారసురాలిగా మన్సూరి స్వరాజ్ ఢిల్లీ బీజేపీ లీగల్ సెల్ కో కన్వీనర్ గా నియమితులయ్యారు. విద్యాధికురాలైన బన్సూరి స్వరాజ్ వార్ విక్ యూనివర్శిటీలో ఇంగ్లీషు సాహిత్యంలో డిగ్రీ చదివారు. అనంతరం ఈమె లండన్ బీపీపీ లా స్కూలులో న్యాయవిద్యను అభ్యసించారు. బారిస్టర్ లా పూర్తి చేసిన బన్సూరి ఆక్స్ ఫర్డ్ యూనివర్శిటీలో మాస్టర్స్ చేశారు. రియల్ ఎస్టేట్, టాక్స్, అంతర్జాతీయ వాణిజ్య ఆర్బిట్రేషన్లు, క్రిమినల్ కేసులను వాదిస్తున్న బన్సూరి హర్యానా రాష్ట్ర అదనపు అడ్వకేట్ జనరల్‌గా కూడా పనిచేస్తున్నారు. సుష్మా స్వరాజ్ వారసురాలిగా రాజకీయ రంగ ప్రవేశం చేసిన బన్సూరి స్వరాజ్ వచ్చే ఎన్నికల్లో బరిలోకి దిగుతారా



లేదా అన్నది వేచి చూడాల్సిందే.

## వైభవంగా శ్రీ కోదండరాముని రథోత్సవం

### మాడవీధుల్లో విహరించిన రామచంద్రుడు

తిరుపతి,మార్చి27(ప్రజామంటలు): తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదో రోజు సోమవారం ఉదయం స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 6.45 నుండి 9 గంటల వరకు శ్రీ సీతాలక్ష్మణ సమేత కోదండరాములవారు రథాన్ని



అధిష్టించి నాలుగు మాడ వీధుల్లో విహరించారు. డప్పు వాయిద్యాలు, భజన బృందాలు కోలాటాలు ఆడుతుండగా భక్తులు రథాన్ని లాగారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు అందించారు. రథం నాలుగు మాడ వీధుల్లో ఊరేగి యథాస్థానానికి చేరిన తరువాత ప్రబంధం, వేద శాత్తుమొర నిర్వహించి హారతి ఇచ్చారు.శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథో త్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వ జ్ఞానమిదే. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 4 గంటల వరకు అర్చకులు తిరుమంజనం, ఆస్థానం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఈఈలు శ్రీ వేణుగోపాల్, శ్రీ శివరామకృష్ణ, శ్రీ మురళీకృష్ణ, శ్రీ కృష్ణారెడ్డి, డిఈ (ఎలక్ట్రికల్) శ్రీ చంద్రశేఖర్, ఏఈఓ శ్రీ మోహన్, సూపరింటెండెంట్ శ్రీ రమేష్ కుమార్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు కపిలతీర్థంలో చక్రస్నానం వైభవంగా జరుగనుంది.

### పాండిచ్చేరిలో దారుణం
## బిజెపి నేత దారుణహత్య

పాండిచ్చేరి,మార్చి27(ప్రజామంటలు): పుదుచ్చేరిలోని విలియనూర్ లో దారుణం జరిగింది. సీనియర్ బీజేపీ లీడర్ రంగస్వామి కుమారుడు సెంథిల్ కుమార్ (46)ను గుర్తు తెలియని వ్యక్తులు అతి దారుణంగా చంపేశారు. మంగళం నియోజక వర్గంలో ఆదివారం రాత్రి జరిగిన బీజేపీ మీటింగ్ లో పాల్గొన్న ఆయన.. విలియనూర్ కణ్ణగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలోని ఓ బేకరీ షాపులో టీ తాగాడు. ఆ టైంలో 3 బైక్ పై వచ్చిన 9 మంది గుర్తుతెలియని వ్యక్తులు ముసుగులు ధరించి సెంథిల్ కుమార్ పై దాడి చేశారు. మొదట అతనిపై బాంబు దాడి చేశారు. దాంతో కంగారు పడి పరిగెత్తిన సెంథిల్ పై మరోసారి బాంబు విసిరారు. దాంతో గాయాలై కిందపడ్డ సెంథిల్ ను చుట్టుముట్టిన ముఠా... కత్తులతో అతి కిరాతకంగా దాడి చేసి చంపేశారు. తర్వాత దాడి చేసిన ముటా బైక్ లపై అక్కడినుంచి పారిపోయింది. హత్య సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వం హాస్పిటల్ కి తరలించారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. హంతకులను పట్టుకునేందుకు 4 ప్రత్యేక బృదాల్లా ఏర్పాటై దర్యాప్తు చేస్తున్నారు. బేకరీ షాపులో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలను పరిశీలించి.. ఆ ఆధారాల ద్వారా దర్యాప్తు చేస్తున్నారు.

## వేలేరు నూతన ఎస్ఐకి ఘన స్వాగతం పలికిన ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్

**వేలేరు మార్చి 27 (ప్రజామంటలు):** వేలేరు నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్ ఐ డి. హరిత ను సోమవారం వేలేరు ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్



పోలీస్ స్టేషన్ లో మార్యదపుర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పిన్నింటి తిరుపతి రెడ్డి, వార్డు మెంబెర్ అత్తెన రాజేందర్, సలీమ్ మాలిక్, అక్కల ప్రశాంత్, శ్రావణ్, శ్రీకాంత్, ప్రశాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## గురువు కుటుంబానికి విద్యార్థుల ఆర్థిక సహాయం

**మెట్ పల్లి మార్చి 27 (ప్రజామంటలు):** పట్టణంలోని శ్రీనివాస గురుకుల విద్యాలయంలోని 10వ తరగతి విద్యార్థులు తమ గురువైన సీనియర్ పాత్రికేయులు నేరేళ్ల వరదరాజన్ ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా కుటుంబ సభ్యులకు



ఆర్థిక సహాయం సోమవారం అందజేశారు. పట్టణంలోని కేపీసీసీ బ్యాంకులో ఆయన కుటుంబ సభ్యులు భార్య పద్మశ్రీ, కూతురు భార్గవి లకు రూ. 72 వేల ఫిక్స్ డిపాజిట్ను 1995-96 పదోతరగతి విద్యార్థులు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వన్నెల శ్రీనివాస్, గుండు విష్ణు, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్

**మెట్ పల్లి మార్చి 27 (ప్రజామంటలు):** స్వచ్ఛ సర్వేక్షన్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్



పేర్కొన్నారు.సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళా సంఘాలతో స్వచ్ఛ పోస్టర్ ఆవిష్కరణ చేసి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ యజమానులు చెత్తను రోడ్లపై గాని ఖాళీ ప్రదేశాలలో గాని మురికి కాలువలలో వేయకూడదని తెలిపినారు. ఖాళీ ప్లాట్ లలో ఇంటి ప్రక్క యజమానులు చెత్తను వేసి అపరిశుభ్రం చేయుచున్నారు. మున్సిపల్ ఆటోలకు మాత్రమే తడి పొడి చెత్త వేరు చేసి అందివ్వాలి మెట్పల్లి పట్టణం ను స్వచ్ఛ చెత్తరహిత పట్టణంగా చేయుటకు ప్రజలందరూ సహకరించాలని కోరినారు. ప్లాస్టిక్ వాడకుండా జూటు బ్యాగులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి ఆర్వో ఉమా ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, సిఓ. గంగరాణి, జ్యోతి ఆర్పీలు మున్సిపల్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఘనంగా శివలింగ నాగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గొల్లపల్లి మార్చి 27 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలోని హనుమాన్ వాడలో పంచయ తన ఆంజనేయ స్వామి దేవాలయంలో శివలింగ నాగేశ్వర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి తిరునహరి సత్యనారాయణ చారి వేదమంత్రోత్సవాలు నడుమ దీపస్తంభ నందీశ్వర సహిత శివలింగ నాగేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను భక్తి



శ్రద్ధలతో ప్రతిష్టించారు. దృక్ బలి కుంభాభిషేకం పూర్ణాహుతి క్షేత్రపాలక బలిదానం శాంతి కళ్యాణం మహా ఆశీర్వాదం హెూమం తదిత కార్యక్రమాలను నిర్వహించారు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు స్వామివారి నామస్మరణలతో ఆలయ పరిసర ప్రదేశాలు ప్రతిధ్వనించాయి. ఈ కార్యక్రమంలో అంజన్న భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన 320ఎఫ్ లయన్స్ ప్రభంజనం

- లయన్స్ సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలి
- మంత్రి దయాకర్ రావు
- ఆకట్టుకున్న బ్యానర్ ప్రజెంటేషన్

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ల సేవలను స్ఫూర్తిగా తీసుకోవాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం జనగామలో జరిగిన లయన్స్ 320 ఎఫ్ జిల్లా ఏడవ మహాసభ "ప్రభంజనం" కార్యక్రమంలో సత్కరించారు. మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, ఏరియా లీడర్ బాబురావు 320 ఎఫ్ కార్యక్రమాలను అభినందిస్తూ ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మల్టిపుల్ నాయకులు దీపక్ పట్టాచా, జిల్లా నాయకులు వెంకటేశ్వరరావు, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, పూర్వ గవర్నర్లు అంజయ్య, డాక్టర్ లవకుమార్ రెడ్డి, కొండపల్లి సుధాకర్ రెడ్డి, పోకల చందర్, సమాజ సేవ చేయడం అభినందనీయమని, సభ్యుడిగా ఉండటం గర్వకారణంగా భావించాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా గవర్నర్లు పోకల చందర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, డా.










ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ సభ్యులతో తనకు అవినాభావ సంబంధం ఉందని, వారి సేవలను గమనించాలని అన్నారు. వారు చేస్తున్న సేవలు ఎంతో పుణ్యప్రదం అని కుటుంబానికి కూడా గొప్పతనాన్ని అందిస్తాయని అన్నారు. లయన్స్ క్లబ్ లో చేరి సమాజ సేవ చేయడం అభినందనీయమని అన్నారు. సభ్యుడిగా ఉండటం గర్వకారణంగా భావించాలని అభిప్రాయపడ్డారు. జనగామలో కానీ ఉమ్మడి వరంగల్ జిల్లాలో లయన్స్ భవనాలకు తగిన స్థల సేకరణ చేస్తే తాను ప్రభుత్వం ద్వారా స్థలాన్ని ఇప్పించడానికి భవన నిర్మాణానికి సహాయపడతారని హామీ ఇచ్చారు. లయన్స్ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు అనేక సంవత్సరాలుగా తనకు తెలుసని గవర్నర్గా ఆయన చేసిన కార్యక్రమాలను తెలుసు కొని అభినందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు మాట్లాడుతూ, ఒక ప్రభుత్వ వ్యవస్థలాగా లయన్స్ సభ్యులు సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. అవసరార్థులు ఎక్కడ ఉంటే తమ సంస్థ కార్యక్రమాలు అక్కడ ఉంటాయని తెలిపారు. జిల్లాలోని ఎనభై క్లబ్బుల సారథులు, సభ్యులు చేస్తున్న సేవలు అపూర్వమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తమ సేవలు అందించిన పలువురిని అభినందిస్తూ కే. రాజేందర్ రెడ్డి, కే గోవిందరాజు, టి. లక్ష్మీ నరసింహారావు, పి. సంపత్ రెడ్డి, ప్రొ ఫెసర్ వి. గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న బ్యానర్ పజెంటేషన్:**

వందల సంఖ్యలో లయన్ సభ్యులు తమ క్లబ్బులు చేసిన సేవా కార్యాలను ప్రదర్శిస్తూ చేసిన బ్యానర్ ప్రజెంటేషన్ కార్యక్రమం ఆకట్టుకుంది.

**సుఖాంతంగా కొత్త నాయకుల ఎన్నిక:**

ఈ మహా సభలో 320 ఎఫ్ జిల్లాకు నూతన నాయకులను ఎన్నుకున్నారు. 2023-24 సంవత్సరానికి జిల్లా గవర్నర్ గా హనమకొండ కాకతీయ క్లబ్ చార్టర్ సభ్యుడు, ప్రస్తుత ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్. వెంకటేశ్వర రావు ఎన్నికయ్యారు. ప్రస్తుత సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ గా ఎన్నికయ్యారు. సెకండ్ వైస్ జిల్లా గవర్నర్ ఎన్నిక కోసం ముగ్గురు అభ్యర్థులు డా. చంద్రశేఖర ఆర్యా, పి. హరికిషన్ రెడ్డి, ఎన్. సుధాకర రెడ్డి పోటీలో ఉండగా డా. చంద్రశేఖర ఆర్యా 33 ఓట్ల ఆధిక్యతతో ఎన్నికయ్యారు. జిల్లా గవర్నర్ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం నూతన నాయకులను సన్మానిం చారు. సభ ఆసాంతం ప్రశాంతంగా జరగడం పట్ల సీనియర్ నాయకులు జిల్లా గవర్నర్ బృందం పనితీరును ప్రశంసించారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం మార్చి 27 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్స్ లో మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. పాల్గొన్న డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మన బీఆర్ఎస్ పార్టీ రైతు పార్టీ అని, రైతుల సంక్షేమమే మన పార్టీ ప్రధాన ధ్యేయంమని తెలిపారు. తెలంగాణ కోసం ఉద్యమించి, విజయం సాధించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మనమందరం పార్టీ అభివృద్ధి కి పాటు పడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపినారు. ఇబ్రహీంపట్నం మండలంలో రూ. 10,039 మంది రైతులకు 107 కోట్ల రూపాయల రైతుబంధు అందచేసామని తెలియచేసారు. 179 మంది రైతులకు 8 కోట్ల 79 లక్షల రూపాయలను అందచేసినట్లు తెలిపినారు. కళ్యాణ లక్ష్మీ మరియు షాదీ ముబారక్ ద్వారా 1545 మంది లబ్ధిదారులకు సుమారు 13 కోట్ల 90 లక్షలు అందచేసామని పెన్షన్ల ద్వారా 10,767 మంది లబ్ధిదారులకు నెలకు 2 కోట్ల 31 లక్షలు వెచ్చిస్తున్నామని తెలిపారు. కేసీఆర్ అలోచన ఎప్పుడూ పేదల అభివృద్ధి చెందాలని ఉంటుందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపారు. డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మాట్లాడుతూ.... మా నాన్న వెంట మీరంతా గత





25 సంవత్సరాలుగా ఉండి, మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్యే రాజకీయ ప్రస్థానం ఇబ్రహీంపట్నం మండలం నుండే మొదలైనదని తెలిపారు. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడినా తెలంగాణ ప్రజలు గెలువాలని మాట్లాడుతారని కొనియాడారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేపర్ లీకేజ్ చేసిన వారిని వెంటనే శిక్షించాలి

- హై కోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి
- ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**ఎల్కతుర్తి మార్చి 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి బస్టాండ్ కూడలి వద్ద ధర్నా చేసిన బీజేవైఎం పార్టీ పేపర్ లీకేజ్ చేసిన వారిని వెంటనే శిక్షించాలని అదే విధంగా ఈ యొక్క సంఘటన పై హై కోర్ట్ సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని, పరీక్షలకు హాజరైన ప్రతి విద్యార్థికి రు. 1 లక్ష నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తు మరియు నష్ట పోయిన విద్యార్థులకు వెంటనే న్యాయం చేయాలని బిజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ అన్న గారి ఆదేశాల మేరకు ఈరోజు బీజేవైఎం ఎల్కతుర్తి మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో ఎల్కతుర్తిలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గొర్ల కాపరి రాష్ట్ర కన్వీనర్ ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ గారు, బిజెపి జిల్లా నాయకులు, జనగాని కృష్ణయ్య, ఆదెపు శ్రీవర్ధన్, ముష్కే వెంకటేష్, నాంపల్లి అశోక్,చిదురాల వెంకటేష్, బిజేవైఎం జిల్లా నాయకులు, ఎర్రగొల్ల రాజు యాదవ్ , నార్లగిరి వెంకటేష్, కడిపికొండ దేవేందర్ రెడ్డి, పెరుగు మధుసూదన్ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు వినయ్ గౌడ్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకటరమణ ప్రధాన కార్యదర్శి జెల్ల



రాజు, ఉపాధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, అధికార ప్రతినిధి కొమ్మిడి శ్రావణ్ రెడ్డి కార్యదర్శి నన్నబోయిన రాజు, ఘనబోయిన నాగరాజు, నాంపల్లి విష్ణువర్ధన్, వెంకటేష్, గొర్ల కాపరుల విభాగం జిల్లా ఉపాధ్యక్షులు కోతులనడుమ రాజు, తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల 36 వ వార్డులో ఉంటున్న అలిశెట్టి రాజగోపాల్ కు హైదారాబాద్ లో ఇటీవల శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసుకొని ఇంటికి వచ్చి క్షేమ సమాచారం కనుక్కొని, అండగా ఉంటామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. వెంట పాల్గొన్న చింతకింది రవిచందు, బిఆర్ఎస్ నాయకులు అడువాల లక్ష్మణ్, ఆడెపు సత్యం, కౌన్సిలర్ సాగర్ తదితరులు





జనగామ 12వ వార్డులో స్వచ్ఛ వారోత్సవాల సందర్భంగా ప్రతిజ్ఞ. ఇంట్లో, చుట్టు ప్రక్కల పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటామని, తడిచెత్త పొడిచెత్త వేరు చేసి స్వచ్ఛ ఆటోకు ఇస్తామని, హెూం కంఫోస్ట్ తయారు చేస్తామని వార్డు మహిలళతో ప్రతిజ్ఞ చేయించారు. పాల్గొన్న కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మీనాగరాజు, ఆర్.పి. షాహిని, బేతి వాణి, నాగరాణి.

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పద్మనాయక కళ్యాణ మండపం లో జగిత్యాల అర్బన్, రూరల్ మండలం ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, జెడ్పీ చైర్మన్



దావా వసంత సురేష్. అంతకుముందు బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురేశారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. సమావేశ అనంతరం బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి భోజనం చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మెన్. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఎంపీపీ రాజేంద్రప్రసాద్, జెడ్పీటీసి మహేష్, ఏఎంసి చైర్మెన్ నక్కల రాధా, మాజీ ఏఎంసి చైర్మెన్ లు దామోదర్ రావు, దశరథ రెడ్డి, పాక్స్ చైర్మెన్ లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, సర్పంచుల ఫోరం చెరుకు జాన్, గంగాధర్, ఎంపీటీసీ ల ఫోరం మహేష్,యూత్ అధ్యక్షులు సురేందర్ రెడ్డి, శేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్, పాక్స్ వైస్ చైర్మన్ సురేందర్, అర్బన్, రూరల్ మండల రైతు బందు సమితి కన్వీనర్ లు జంబర్తి శంకర్, నక్కల రవీందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు రౌతు గంగాధర్, సర్పంచులు, ఎంపిటిసి లు, ఉప సర్పంచులు, వివిధ హెూదాల్లో ప్రజాప్రతినిదులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీ వృత్తిలో పే బ్యాక్ టూ సొసైటీ స్వభావం ఉండాలి


**హన్మకొండ మార్చి 27 (ప్రజామంటలు):** జిల్లాలోని వాసవి క్లబ్ కే సి జి ఎఫ్ డాక్టర్స్" ఆద్వర్యంలో క్లబ్ అద్యక్షులు డాక్టర్ సోమా శ్రీధర్ అద్యక్షతన నిర్వహించిన "రీజినల్ చైర్మన్ అవగహన పర్యటన" కార్యక్రమానికి వాసవి క్లబ్ జిల్లా రీజియన్ చైర్మన్ డా. పృథ్వీరాజ్ వల్లాల ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సేవల్లో వాసవి క్లబ్ లు ఎల్లప్పుడూ




ముందు వరసలోనే ఉంటాయని అన్నారు. వాసవి క్లబ్ లోని డాక్టర్ లు పేదలకు, అవసరార్థులకు స్వచ్ఛందంగా సేవలు చేయటానికి ముందుకు రావటం గర్వించదగ్గ విషయమన్నారు. పే బ్యాక్ టూ సొసైటీ అనే ఉత్తమ లక్షణం ఎల్లప్పుడు ప్రతీ ఒక్కరి వృత్తి లో ఉండాలని, ఈ విషయంలో వాసవి క్లబ్ కేసిజిఎఫ్ డాక్టర్స్ ముందు వరసలో ఉండటం అబినందనీయం అన్నారు. పేద వైద్య విద్యార్థిని ఫీజు నిమిత్తం రూపాయలు 20 వేలు అందించిన క్లబ్ బాధ్యులను అబినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ డాక్టర్ సుదీర్, క్లబ్ సెక్రటరీ డాక్టర్ నరేష్, కోశాధికారి డా. ప్రవీణ్ తో పాటు.. ప్రముఖ వైద్యులు డా. తిరుపతి, డా. ఈశ్వర్ ప్రసాద్, డా. వినయ కుమార్, డా. దిలీప్, డా. అశోక్, డా. సృజన, హేమంత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న అడ్లూరి

**గొల్లపల్లి మార్చి 27 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం వెనుగుమట్ల లోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు (మాజీ జెడ్పిచైర్మెన్) అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ కార్యక్రమం లో



గొల్ల పెల్లి సర్పంచ్ ముస్కు నిషాంత్ రెడ్డి, అబ్బపురం సర్పంచ్ పురంశెట్టి వెంకటేశం పద్మ,ఇస్రజ్ పల్లె సర్పంచ్ చిర్ర గంగాధర్, బిమ్రాజ్ పల్లె సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణ గౌడ్, బొంకుర్ ఉప సర్పంచ్ శ్రీధర్, నేరెళ్ళ మహేష్, స్వామి, రాజారావ్, రామ్ మోహన్ రెడ్డి, సంతోష్, సత్తెన్న, సాగర్, రాకేష్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం

**ఇబ్రహీంపట్నం మార్చి 27 (ప్రజామంటలు):** మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్స్ లో మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథి గా హాజరైన గౌరవ శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, పాల్గొన్న




డాక్టర్ కల్వకుంట్ల సంజయ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మన బీఆర్ఎస్ పార్టీ రైతు పార్టీ అని, రైతుల సంక్షేమమే మన పార్టీ ప్రధాన ధ్యేయంమని తెలిపారు. తెలంగాణ కోసం ఉద్యమించి, విజయం సాధించిన ఉద్యమ నాయకుడు కేసీఆర్ అని అన్నారు. మనమందరం పార్టీ అభివృద్ధి కి పాటు పడాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్ గా నిలిచిందని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తెలిపినారు.

## వేలేరు నూతన ఎస్.ఐ. ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**వేలేరు మార్చి 27 (ప్రజామంటలు):** వేలేరు నూతన ఎస్సై గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్.ఐ డి. హరిత ను సోమవారం పీచర గ్రామ నాయకులు పోలీస్ స్టేషన్ లో మార్యద పుర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ




సందర్భంగా పీచర గ్రామ నాయకులు మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు సదా సిద్ధంగా ఉంటామని తెలుపుతూ గ్రామంలోని పరిస్థితుల గురించి ఎస్ఐ కి వివరించారు. ఎస్ఐ డి. హరిత మాట్లాడుతూ.... శాంతి విషయంలో ప్రతి ఒక్కరు పోలిసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీచర గ్రామ సర్పంచ్ మ్యాక రవీందర్, ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, తెరాస గ్రామ శాఖ అధ్యక్షులు పోలు తిరుపతి, గొల్లైన స్వామి, రాజేందర్, పురమాని రాజు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ పై నుండి పడి అంగన్వాడి టీచర్ మృతి

**ఇబ్రహీంపట్నం మార్చి 27 (ప్రజామంటలు):** మండలం సత్తక్కపల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల మంగ వయస్సు 46 సం. సత్తక్కపల్లి అను ఆమె అంగన్వాడీ టీచర్ పని చేయుచున్నది. మృతురాలికి ముగ్గురు కొడుకులు కలరు. భర్త బతుకుదెరువు కోసం సౌదీ అరేబియా దేశం వెళ్ళినాడు. అయితే తేదీ 28-3-23 రోజున ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరగనున్న అంగన్వాడీ టీచర్ల హక్కుల డిమాండ్ ధర్నా కోసం సోమవారం ఉదయం అనగా తేదీ 27-3-2023 రోజున ఉదయం 3 :40 గ. లకు తన కొడుకుతో కలిసి మోటార్ సైకిల్ పై మెట్పల్లి వస్తుండగా. మార్గమధ్యంలో మేడిపల్లి దాటిన తర్వాత రోడ్డుపై ఒక చనిపోయిన దుడ్డే రోడ్డు మీద ఉండగా చీకట్లో సరిగా కనిపించక దగ్గరికి వెళ్లేసరికి సడన్ బ్రేక్ వేయడం వల్ల మోటార్ సైకిల్ పై వస్తున్న తన కొడుకు తాను కిందపడిపోగా వసుంధరకు తల వెనుక భాగములో



బలమైన గాయమై అక్కడికక్కడే మరణించింది. తన కుమారుని కూడా గాయాలు అయినవి వెంటనే సమాచారం అందుకున్న ఇబ్రహీంపట్నం ఎస్సై ఉమా సాగర్ సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా అదనపు కలెక్టర్లు బిఎస్ లత, మంద మకరంద.**

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్లు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు




స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు,వినతులు వచ్చాయి. కార్యక్రమంలో ఆర్డీవోలు వినోద్ కుమార్, మాధురి ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## తెలంగాణపై మోడీ, షాల కుట్రలు పనిచేయవు

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** బీజేపీ పాలనలో రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడబోతుందని బిజెపిని గుట్టును ప్రజలకు తెలియజేయడంకోసం సీపీఐ (ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 2023 మార్చి 17 నుండి 29 వరకు రాష్ట్ర వ్యాపితంగా 33 జిల్లాలను కవర్ చేస్తూ మూడు బృందాలు "జనచైతన్య యాత్ర" పేరుతో బస్సుయాత్ర జరుగుతుందని, దేశంలో హిందూ మతం ముసుగులో మనువాదం అమలు చేయాలని చూస్తున్న మోడీ, షాల కుట్రలు తెలంగాణపై పనిచేయవని, కమ్యూనిస్టుల రక్తంతో తడిసిన గడ్డపై మనువాదులకు స్థానం లేదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, ఎండి అబ్బాస్ లు హెచ్చరించారు. సోమవారం సిపిఎం జన చైతన్య బస్సు యాత్ర జనగామ పట్టణానికి చేరుకోగా పార్టీ జనగామ జిల్లా కమిటీ, జిల్లా పార్టీ శ్రేణులు పెద్దఎత్తున ఘనస్వాగతం పలికింది. అనంతరం ప్రెస్టన్ బంగ్లా ప్రాంగణంలో పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షతన బహిరంగ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య, ఎండి. అబ్బాస్ లు పాల్గొని మాట్లాడుతూ.... దేశంలో బీజేపీ అభివృద్ధి పేరుతో దోపిడీ, మోసాలు చేస్తుందని అన్నారు. అనాగరికమైన కులవ్యవస్థను కావాలంటుందని ఇంకా ఈ ఆధునిక కాలంలో కూడా ఇటువంటి అనాగరిక ఆలోచనలు అవసరమా అని తెలిపారు. ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేని పేదలు 70కోట్ల కుటుంబాలు ఉన్నాయని అన్నారు. పేదలకు ఇండ్లు ఇవ్వలేని మోడీకి 470 కోట్ల ఇల్లు అవసరమా అని ప్రశ్నించారు. మోడీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలును కారుచౌకుగా కార్పొరేట్లకు కట్టబెడుతుంది. ప్రభుత్వ ఆస్తులు కోల్పోతే ఆ నష్టం ఎవరికీ? ప్రజలకే కదా అని అన్నారు. అదానీ ఆస్థి మోడీ ప్రధాని కాకముందు 50 వేల కోట్లు, ఇవాళ అది 11లక్షల కోట్ల రూపాయలైంది ఎలా అని తెలిపారు. చేనేత బోర్డును రద్దుచేసి చేనేత కుటుంబాలను రోడ్డున పడేసిన ఘనత మోడిదని తెలిపారు. సామాన్య, మధ్య తరగతి వ్యాపారస్తులను దెబ్బ తీసాడన్నారు.దేశ ప్రజల కష్టార్జితమైన విమాన, రైల్వే, బొగ్గగనులు, ఉక్కుఫ్యాక్టరిలు బ్యాంక్ లు, ఎల్ఐసి, జాతీయ రహదారులు, %అ%అన్ని అమ్మే హక్కు మోడీకి ఎవరు ఇచ్చారన్నారు. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పి ఖర్చులను రెట్టింపు చేశారని విమర్శించారు. మహిళలపై దాడులు, హత్యలు, హత్యాచారాలు పెరుగుతున్నాయి, దోషులకు మోడీ ప్రభుత్వం అండగా ఉంట్టుందని అన్నారు. దేశంలో ఆకలి చావులకు కారణం మోడీ తప్ప ఇంకొకరు కాదని బీజేపీ మోడీది లూటీ ప్రభుత్వం అన్నారు. అన్నం పెట్టె రైతన్నలను జైళ్లలో పెడుతున్నారు, మోడీని ప్రశ్నిస్తే వారిని అణిచివేస్తున్నారన్నారు. అచ్చేదిన్ అనేవాలా హై అని మోడీ చెప్పి 9 ఏండ్లు గడిచాయి, ఆ మంచి రోజులు మోడీ మిత్రులైన అదానీ, అంబానీలకే వచ్చాయని విమర్శించారు. ఆస్తుల్ని అమ్ముతున్నారు, ధరలు పెంచుతారు ప్రజాస్వామ్య సౌధాన్ని కూల్చుతున్నారు ఇదే బీజేపీ విధంగా అని అన్నారు. యువతకు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు అన్నారు. ఈ 8 ఏండ్లల్లో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. దేశంలో కులం లేదు, మతం లేదు పుట్టిన అందరం సమానమే, అలాగె ధనిక, పేద తేడాలేకుండా అందరం కలసి మెలసి ఉండాలన్నదే కమ్యూనిస్టు సిద్ధాంతం అని తెలిపారు. అందుకే బీజేపీని వ్యతిరేకించే లౌకిక శక్తులన్నీ ఏకం కావాల్సిన సమయం వచ్చేసింది, లేకపోతే భారత్ కు భవిష్యత్ ఉండదన్నారు. బీజేపీ ప్రజాస్వామ్య వ్యవస్థను నాశనం చేస్తుందంటానికి రావుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడమే ఒక నిదర్శనం




అన్నారు. మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలను ఎండగట్టడానికి, రాష్ట్ర వ్యాపితంగా వామపక్షాల ప్రభావాన్ని ప్రజల్లోకి పెద్దఎత్తున తీసుకుపోవడానికి ఉపయోగపడుతున్న ఈ యాత్రకు ప్రజలందరూ పెద్ద ఎత్తున మద్దతివ్వాలని విజ్ఞప్తి చేశారు. 2023 మార్చ్ 29 హైదరాబాద్ లో భారీ బహిరంగ సభ ఉంట్టుందని ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు టి. స్కైలాబ్ బాబు,ఆశయ్య, ఎం. ఆడవయ్య, జయలక్ష్మ, జగదీశ్, పార్టీ జనగామ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి వేంకట్రాజం, ఇర్రి అహల్య, సాంబరాజు యాదగిరి, రాపర్తి రాజు, బోట్ల శేఖర్, సింగారపు రమేష్, గొల్లపల్లి బాపు రెడ్డి, రాపర్తి సోమయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్, బి. చందు నాయక్, పి. ఉపేందర్, బోడ నరేందర్, ఎ. కుమార్, సిఎచ్. సోమన్న, పార్టీ సీనియర్ నాయకులు బోట్ల శ్రీనివాస్, ఎండి. దస్తగిర్, మండల కార్యదర్శులు జి. మహేందర్, బి. కరుణాకర్, నాయకులు బిట్ల గణేష్, బి. వెంకటమల్లయ్య, ధర్మబిక్షం, దడిగె సందీప్, డి. నాగరాజు, టి. దేవదానం, లింగం, లలిత, సిఎచ్ రజిత బాలు, బ్లెస్సింగ్టన్, బీరయ్య, మీట్యా నాయక్, ఎ. సురేష్, జి. గణేష్. కె. కళ్యాణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కుల వృత్తుల అభివృద్ధికి భారాస పార్టీ కృషి

◆ **ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనాన్ని ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అపర భగీరథుడు. మన ముఖ్యమంత్రి కేసిఆర్. చెక్ డ్యాం లు, కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా ప్రతి చుక్కను ఒడిసి పట్టి తెలంగాణ ను పచ్చగా మార్చారు. జగిత్యాల నియోజకవర్గములో 63 కోట్ల తో 180 చెరువులు పూడిక తీయటం జరిగింది. గతంలో ఒక్క నాయకుడు చెరువులను పట్టించు కోలేదు అని అన్నారు. నియోజకవర్గంలో 140 చెరువుల్లో చేప పిల్లల పంపిణీ చేయటం జరిగింది. గంగ పుత్రులకు జగిత్యాల పట్టణం లో 100 పైగా మోపెడ్ లను అందజేయటం జరిగింది. చింతకుంట చెరువు మినీ టాంక్ బాండ్ చేసి అధినీకరణ చేయటం జరిగింది. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల జగిత్యాల చెరువులు మురుగు కాలువలు లింక్ చేయటం వల్ల కలుషితం అయి గుర్రపు డొక్కా వంటి మొక్కలు పెరిగి గంగ పుత్రులకు ఇబ్బందిగా మారుంది అన్నారు. నియోజకవర్గంలో ఆడబిడ్డల కోసం చెరువుల వద్ద బతుకమ్మ మెట్ల నిర్మాణం,తద్వారా అందరికీ ఉపయోగంగా మారాయి. రాయికల్ మండలంలో 30 కోట్ల తో చెక్ డ్యాం ల నిర్మాణం. అన్ని మండలాల్లో చెక్ డ్యాం ల నిర్మాణం చేపట్టడం కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు. బీర్ పూర్ లో 140 కోట్లతో రోళ్ళ వాగు ఆధునీకరణ,1 కోటి 40 లక్షలతో అరగుండాల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల రైతులకు,గంగ పుత్రులకు ఉపయోగం. చెరువు కట్టలను పరిరక్షించే భాద్యత ప్రతి ఒక్కరిదీ.చెరువు బాగుంటే నే ఊరు,ప్రజలు బాగుంటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ గోలి శ్రీనివాస్, జిల్లా మత్స్య శాఖ అధికారి దామోదర్,పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్, కౌన్సిలర్ జంబర్తి రాజ్ కుమార్,పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గుమ్మల అంజయ్య , ఎఫ్సిఏ డైరెక్టర్ అరుమల్ల పవన్,ఉపాధ్యక్షులు రాజు,ప్రధాన కార్యదర్శి రజనీ కాంత్,కార్యవర్గ సభ్యులు రాజేష్ నవీన్, అశోక్ ,ఉపేందర్ ,రవి, నాయకులు అర్బన్ మండల రైతుబందు సమితి కన్వీనర్ శంకర్,మాజీ అధ్యక్షులు జుంబార్తి








శంకర్,నాచు పల్లి రెడ్డి, బింగి రాజేశం, గుమ్మల శంకర్, ఆరుముళ్ల నారాయణ, కట్లకుంట శంకర్, గంగారాం, జుంబర్తి రమేష్, గంగారెడ్డి, కొలగాని సత్యం, కౌన్సిలర్ కుసరి అనిల్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దూమాల రాజ్ కుమార్, యూత్ అధ్యక్షులు గిరి, నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి ఫ్లెక్సీలు తొలగించిన బీఆర్ఎస్ నాయకులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలి

**నర్మెట్ట మార్చి 27 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో స్థానిక వినాయక గార్డెన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం మండల అధ్యక్షుడు ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ.... ఉగాది మరియు శ్రీరామనవమి పండుగ సందర్భంగా నర్మెట్ట మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ నర్మెట్ట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి సమయంలో బిజెపి ఫ్లెక్సీలను కరెంటు లేని సమయంలో టిఆర్ఎస్ నాయకులు బిజెపి ఫ్లెక్సీలను చింపి వేసినారు. వీరిపై నర్మెట్ట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశమని



తెలిపారు. ఫ్లెక్సీలు చింపిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంత దిగజారి రాజకీయం చేయొద్దని ప్రజలకు సేవ చేయాలంటే నర్మెట్ట మండలంలో చేయడానికి చాలా పనులు ఉన్నాయని అన్నారు. గతంలో కూడా బిజెపి ఫ్లెక్సీలను ఇలాగే తొలగించడం జరిగిందని బిజెపి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రతిసారి మీకు ఏం ఇబ్బంది కలుగుతుందో అంత బాధ ఏంటో ఎందుకంత భయము తో ఉలిక్కి పడుతున్నారో నర్మెట్ట చౌరస్తాలో చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మీరు చేస్తున్న అరాచకాలను ప్రజలందరూ గమనిస్తున్నారు. రాబోయే రోజుల్లో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి సుక్క అనిల్ కుమార్, బిజెపి నిర్మల, మండల ఉపాధ్యక్షులు ధరావత్ శ్రీనివాస్, బీజేవైఎం మండల అధ్యక్షులు పోలురాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గోపాల చారి, నర్మెట్ట గ్రామ శాఖ అధ్యక్షులు ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**వేలేరు మార్చి 27 (ప్రజామంటలు):** వేలేరు మండలంలోని కమ్మరిపేట ప్రజా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వి. ఎల్లయ్య యాదవ్, ఉపాధ్యాయులు సోమన్న ఆధ్వర్యంలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవంను సోమవారం ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా బి.సాయి చరణ్ వ్యవహరించారు. విద్యార్థులు ఉపాద్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధ నను అందించారు. విద్యా



ర్థులే ఉపాధ్యాయులు అయి న వేల పాఠశాల ప్రాంత మంతా కొత్త వన్నెలు సంతరించుకొని పాఠశాల ప్రాంగణ మంతా కళకళ లాడింది. నిత్యం విద్యా బోధన తో ఉపాధ్యాయులు, పుస్తకాలతో కుస్తీ పట్టే విద్యార్థులు నేడు విద్యార్థులు తోటి విద్యార్థులకు విద్యను బోధించడం తో ఆనందించారు. పాఠశాల ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో సంబంధిత అంశాలపై విద్యా బోధన తోటి విద్యార్థులకు బోధిస్తూ సంతోషించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇంత గొప్ప అవకాశం కల్పించినటువంటి మా ప్రధానోపాధ్యాయులుకు ఉపాధ్యాయులందరికీ శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ సర్పంచ్ అమర్సింగ్, వివిధ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రవీందర్ రెడ్డి, ఎన్. మహేశ్వర్, గంటే సదయ్య, ఉపాధ్యాయులు భానుప్రసాద్ రెడ్డి, వంశీధర్, సీఆర్పీ మొగిలిచెర్ల శ్రీనివాస్, రాజ్ కుమార్ లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలంలో రెండు గ్రామాలకు జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డులు

**చిగురుమామిడి మార్చి 27 (ప్రజామంటలు):** జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ అవార్డు ల లో భాగంగా 9 విభాగాలలో విమెన్ ఫ్రెండ్లీ విభాగంలో కొండాపూర్ గ్రామ పంచాయితీ మరియు చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో గాగిరెడ్డిపల్లి గ్రామ పంచాయితీ లు ఉత్తమ పంచాయతీ గా ఎంపికైనందున గౌరవ జిల్లా మంత్రివర్యులు శ్రీ గంగుల కమలాకర్ గారు



జిల్లా కలెక్టరు ఆర్. వి కర్ణణ్ గారి తో కలిసి ఆయా గ్రామ పంచాయితీ ల సర్పంచ్‌లు కొండాపూర్ భవాని, గాగిరెడ్డిపల్లి సన్నీల వెంకటేష్, పంచాయితీ కార్య దర్శులు గున్నాల రాంకి, సూర్యప్రకాష్, క్లస్టర్ ఆపరేటర్లు శ్యాం ప్రసాద్ మరియు నాగరాజు లను, శాలువాతో సత్కరించి అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ కనుమల్ల విజయ, సుడా ఛైర్మన్ జ.వి. అదనపు కలెక్టరు గరిమా అగర్వాల్, ముఖ్య కార్య నిర్వ హణాధికారి, జిల్లా పరిషత్ కరీంనగర్ సి.హెచ్. ప్రియాంక, డి.ఆర్.డి.ఓ. శ్రీలత, అధ్యక్షులు కొత్త వినీతా శ్రీనివాస్ రెడ్డి, జడ్. పి.టి.సి. సభ్యులు గీకురు రవీందర్, మండల అభివృద్ధి అధికారి చిగురుమామిడి మామిడి నర్సయ్య, మండల పంచాయతీ అధికారి, శ్రావణ కుమార్ పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ ఉచిత నమోదు కార్యక్రమం

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలోని 8 వ వార్డ్ లో ఆయుష్మాన్ భారత్ ఉచిత కార్డుల నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ.... ప్రతి పేదవారికి మెరుగైన వైద్యం అందేలా మోదీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్




పథకం తీసుకొచ్చిందని దీని ద్వారా 20 వేలకు పైగా ఆసుపత్రుల్లో ఐదు లక్షల వరకు ట్రీట్మెంట్ చేయించుకోవచ్చు అని అన్నారు. 2018 లో ఈ పథకం అమలు అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యంతో ఆటాడుకుంటూ కరోనా సమయంలో కూడా దీనిని అమలు చేయలేదు. ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆరోగ్య బీమా పథకంగా గుర్తింపు పొందింది ప్రతి పేదవాడి కుటుంబాన్ని అనారోగ్యం నుండి రక్షించాలన్నదే నరేంద్ర మోడీ గారి సంకల్పం. స్థానిక వార్డు సభ్యులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఉపాధ్యక్షులు నల్ల నారాయణరెడ్డి, బొందుకూరి శ్రీనివాస్ ఎడ్ల సురేష్, మామిడాల రాములు, జిట్టవేణి అరుణ్, కొక్కుల రమేష్, సతీష్ ఉన్నారు.



## కాకినాడలో కరీంనగర్ అర్చక బృందం చేత

### దశావతార వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవం

**కాకినాడ మార్చి 27 (ప్రజామంటలు):** కాకినాడ రూరల్ చీడిగలో 100 సంవత్సరాల చరిత్ర కలిగిన పురాతనమైన వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతనంగా రెండు కోట్ల వ్యయంతో తొమ్మిది ఫీట్ల ఎత్తుతో దశావతార వేంకటేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవాన్ని కరీంనగర్



వాస్తవ్యులు ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు,శతాధిక ప్రతిష్ఠాపనాచార్య బిరుదాంకితులైన శ్రీమాన్ శ్రీ నమిలకొండ రమణాచార్య వారి ఆధ్వర్యంలో మాజీ మంత్రి వర్యులు కన్నబాబు నిర్వహణ లో ఈ నెల తేదీ26 నుండి 30 వరకు జరుగుతుంది. స్వామిజీది 140 వ ప్రతిష్ట కావడం మన కరీంనగర్ జిల్లాకే గర్వకారణంగా ఉందని విశ్వహిందూ పరిషత్ వారు తెలియచేసారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ నుండి కొదుమగుళ్ళ వెంకటరమణ, రామక్రిష్ణ, చిట్యాల భరత్, తిరువరంగం భరత్, శేషం నవీనాచార్యులు మొదలగు పండితులు పాల్గొన్నారు. రమణాచార్యులు వారి శాస్త్ర విధానాన్ని చూసి అక్కడి కమిటీ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారు కూడ పాల్గొంటున్నారు.

## నిర్మాణ సంస్థకు వినియోగదారుల కోర్ట్ జరిమాన

జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు): జిల్లా కేంద్రంలో నిర్మాణ సంస్థలో రెండు ఫ్లాట్లు కొనుగోలు చేసిన యజమానికి రిజిస్ట్రేషన్ చేయుటకు నిరాకరించిన సంస్థకు వినియోగదారులు ఫోరం జరిమానా విధించింది.

**వివరాలు:** స్రవంతి కన్స్ట్రక్షన్ సంస్థ లక్ష్మీ రెసిడెన్షియల్ అపార్ట్మెంట్లో దాసరి




మహేందర్ అనే వ్యక్తి. 50 లక్షల రూపాయలకు. 503, 504, ఫ్లాట్లను కొనుగోలు చేసి ?49 లక్షలు చెల్లించారు. లక్ష రూపాయలను చెక్కు ద్వారా చెల్లించి రిజిస్ట్రేషన్ చేయమని కోరగా, నిర్మాణ సంస్థ వారు లక్ష రూపాయల చెక్ ను స్వీకరించకుండా, రిజిస్ట్రేషన్ చేయకుండా దాసరి మహేందర్ ను ఇబ్బందుల గురించి చేశారు. తనకు జరిగిన అన్యాయంపై వినియోగదారుడు దాసరి మహేందర్, ప్రముఖ న్యాయవాది మేట్ట మహేందర్ ద్వారా. వినియోగదారుల ఫోరంను ఆశ్రయించారు. సుప్రీంకోర్టు అప్పిల్ సంఖ్య, 62-39/2019 అనుస రించి వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు స్వరూపారాణి, సభ్యులు శ్రీలత, నరసింహారావు లు జారీ చేసిన తీర్పు. ఉత్తరువులలో, రెండు ఫ్లాట్లను తక్షణం రిజిస్ట్రేషన్ చేయాలని, వినియోగదారుడికి నష్టపరిహారంగా రూ.30 వేలతో పాటు, ఖర్చుల నిమిత్తం మరో 5 వేల రూపాయలు చెల్లించాలని పేర్కొన్నారు.

## విస్నూరు గుట్టకు పగుళ్లు

**డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** గుట్ట ఉపరితలమంతా చిన్న చిన్న గుంటలు. కర్ర పుచ్చినట్టు శిలలో వస్తున్న మార్పులు చుస్తే ఆశ్చర్యం వేస్తుంది. జనగామ జిల్లా పాలకుర్తి మండలం విస్నూరు గ్రామంలో ఉన్న గుట్ట ఇలాగే కనిపిస్తుంది. శిలలు, శిలాజాలపై ఉత్సుకతతో అధ్యయనం చేస్తున్న చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి విస్నూరు గుట్టను సందర్శించి జనగామలో వివరించారు. విస్నూరు గుట్టకు చెక్కిన సీతా రామచంద్ర స్వామి శిల్పం వైపుకు వెళ్లే తొవ్వలో గుట్ట మొత్తము పగుళ్లు బారుతున్నట్ట కనిపిస్తుంది. గుట్టపై అనేక





చిన్నచిన్న గుంటలు కనిపిస్తాయి. గుట్ట పై భాగం నుండి గతంలో పగుల్లు బారి కిందకు ఉడిపడిన శిలల పైనుండే దారి ఏర్పరిచారు. సీతా రామచంద్ర స్వామి శిల్పం పక్కన ప్రధాన శిలలో వచ్చిన మార్పులను స్పష్టంగా చూడవచ్చు.అందుకు గల కారణాలను భూ గర్భ శాస్త్ర పరంగా అధ్యయనం చేయాలి. చిక్కటి అగ్ని ద్రావణంలో కలిసి పోకుండా ఉన్న ఆక్సైడ్ ఖనిజాలు కాలక్రమంలో ప్రధాన శిల నుండి వేరుపడతాయి. ఈ క్రమంలో శిలలో అనేక రంధ్రాలు పగుళ్ళు ఏర్పడతాయని ప్రాథమిక అంచనా వేశారు. భూగర్భ శాస్త్ర నిపుణులు విస్నూరు గుట్టను అధ్యయనం చేస్తే పూర్తి వివరాలు తెలుస్తాయి. గుట్టపైన, కింద తొలగించబడిన బృహద్ శిలా యుగం నాటి రాక్షస గూళ్ల ఆనవాళ్లను పరిశీలించారు. గుట్ట దిగువన గంగాదేవి శిల్పం ఉన్న గుండును నామ రూపాలు లేకుండా పూర్తిగా ధ్వంసం చేశారు. చారిత్రక ఆధారాలు పోగొట్టుకుంటే చరిత్ర హీనులగా మిగిలి పోయే ప్రమాదం ఉందని రత్నాకర్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు.

## ఆర్థిక నేరగాళ్ల పై ప్రశ్నిస్తే రాహుల్ గాంధీపై వేటు వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** రాహుల్ గాంధీ పై కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని నిరసిస్తు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ నిరసన దీక్ష. దీక్ష శిబిరాన్ని ప్రారంభించి దీక్ష చేపట్టిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, అధ్వర్యంలో డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నిరసన దీక్ష చేపట్టారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... భారత్ జోడో యాత్ర కు అన్ని వర్గాల ప్రజల నుండి వచ్చిన ఆదరణను జీర్ణించుకోలేక రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేశారు. ఆర్థిక నేరాల చేసిన వారు మోడీ పేరున ఉన్నారని మాట్లాడితే రెండేళ్లు శిక్ష విధించి,చట్టపరంగా అనర్హత ప్రకటించడం దారుణం అన్నారు. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రాణ త్యాగం చేస్తానని చెప్పి, ఖలిస్తన్ ఉగ్రవాదాన్ని నిలువరించేందుకు ప్రాణత్యాగం చేసిన ఇందిరాగాంధీ అందరికీ ఆదర్శం. నిరంతరం ప్రజల సమస్యల ను పరిష్కరించేందుకు కృషి చేస్తూన్న కాంగ్రెస్కు ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ ను చూసి ఓర్వలేక, పార్లమెంట్ లో ప్రజల పక్షాన రాహుల్ గాంధీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కక్ష్యపూరితంగా సభ్యత్వం రద్దు చేయించారని విమర్శించారు. కార్యక్రమంలో పిసిసి ఇంఛార్జి తాహేర్, డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జువ్వాడి కృష్ణా రావు, సుజిత్ రావు, గాజంగి నందయ్య, కళ్లేపల్లి దుర్గయ్య, కొత్త మోహన్, జున్న



రాజేందర్, సుభాష్, ధర రమేష్ బాబు, గుండా మధు, కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, మన్సూర్, నిషంత్ రెడ్డి, గాజుల రాజేందర్, నక్క జీవన్, పులి రాము, మున్న, కమల్, గడ్డం వెంకటేష్, అక్బర్, విజయ్, స్వామి రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ తోపాటు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చి దీక్ష శిబిరంలో పాల్గొన్నారు.

## మానవత్వానికి ప్రతీక ప్రజా వైద్యులు

◆ **కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి**

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** ధనార్జనే ధ్యేయంగా చేసుకుని వృత్తిని వ్యాపారంగా మార్చి మానవత్వాన్ని మంట గలిపి రోగుల దగ్గర డబ్బులు దండుకుంటున్న ఈ రోజుల్లో నమ్ముకున్నవృత్తి ధర్మానికి న్యాయం చేస్తూ ప్రజల హృదయాల్లో స్థిర స్థాయిగా నిలిచి మానవత్వానికి ప్రతీకగా నిలిస్తున్న జనగామ జిల్లా కేంద్రంలోని ప్రజా వైద్యులు, కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి. ఒక వృద్ద కళాకారుడు రోగిగా ఆసుపత్రికి వస్తే సన్మానం చేసి భోజనం పెట్టి వైద్యం అందించిన సంఘటన జనగామ ఆదిత్య అసుపత్రిలో సోమవారం చోటుచేసుకుంది. ఉదయకాలం కాళ్ళు వాచి నడవలేని స్థితిలో ఉన్న ప్రముఖ కవి,గాయకులు రాగసుధ జానపద సాంస్కృతిక కళా సంస్థ అధ్యక్షులు గజవెల్లి ప్రతాప్ తండ్రి చిందు యక్షగాన కళాకారుడు గజవెల్లి పశుపతిని కల్నల్ డాక్టర్ బిక్షపతి వద్దకు వైద్యం కోసం తీసుకువచ్చారు.ఈ సమయంలో ఆప్యాయంగా పలకరించి వైద్యం అందించి పశు పతి, విమల దంపతులకు సన్మానం చేసి, భోజనం పెట్టి ప్రేమను పంచిన కళా హృదయులు. కళా పోషకులు డాక్టర్ బిక్షపతి. 23 సంవత్సరాలు కల్నల్ గా దేశ సరిహద్దులో తన సేవలు అందించి ,పుట్టిన గడ్డ రుణం తీర్చుటకు జనగామ త్యాగాల గడ్డ మీద తన వైద్య సేవలు అందించాలని జనగామ పట్టణంలో ఆదిత్య హాస్పిటల్ స్థాపించారు. బాల్యదశలో సాంస్కృతిక వైభవాన్ని పుట్టిన వూరు బమ్మెర గ్రామంలో చూసిన డాక్టర్ బిక్షపతిలో పోతన సాహిత్య చరిత్రను ,ఉనికి కి కాపాడడానికి అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారు.నిర్వహిస్తున్నారు. సంపూర్ణ సహకారం అందిస్తున్నారు. సాహిత్యం, కళల పట్ల ఆసక్తి, అవగాహన కలిగిన వ్యక్తిగా జనగామ జిల్లాలో ఎలాంటి సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలు జరిగిన అతిథిగా వెళ్లి ఆదర్శవంతమైన, ఉత్తేజిత ప్రసంగాలతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారు. కళాకారులు, నిరుపేదలు ఎవరు తన హాస్పిటల్ కి రోగులుగా వచ్చిన ఆప్యాయంగా పలకరించి ,ఆదరించి అక్కున చేర్చుకుంటారు. ఆకలితో ఉన్నవారిని పట్టెడు అన్నం పెట్టి కడుపు నింపుతున్న



అన్నదాత,ప్రాణదాత డాక్టర్ బిక్షపతి. వారి స్తోమతను బట్టి డబ్బులు తీసుకుంటారు తప్ప డబ్బు కోసం ఎలాంటి డిమాండ్ చేయరు. డాక్టర్ అనురాగంగా మాట్లాడే మాటలు రోగులకు మానసిక భరోసాను ఇస్తాయి. ప్రతి వ్యక్తికి సంతోషం అనేది ఏదో రకంగా వస్తుంది,కానీ ప్రతి వ్యక్తి కి మానసిక ఆనందం కలిగించేవి కళలు, వాటిని నమ్ముకుని బతుకుతున్న కళాకారులను ఆదరించాలి, పోషించాలి అనే సందేశాన్ని అందించారు కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి. సమాజంలో ఇలాంటి వైద్యులు కావాలి.వైద్య సేవలు అందాలి. కల్నల్ గా దేశ సేవ, వైద్యుడిగా రోగులకు సేవ చేస్తూనే కళా పోషకులుగా కళాకారులను,సాహిత్య కారులను ఆదరిస్తున్న డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి కి కళా సాహితి సంస్థలు అభినందిస్తున్నాయి. బిక్షపతి సేవలు పలువురికి ఆదర్శం.

## ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**జనగామ మార్చి 27 (ప్రజామంటలు):** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, సోమవారం నాడు, కలెక్టరేట్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించి అన్నారు. వివిధ సమస్యల పరిష్కారానికి ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. జనగామకు చెందిన కొడిదల చంద్రయ్య, తన సొంత భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ ఇప్పించగలరని దరఖాస్తు చేసుకున్నారు. జనగామ జిల్లా కేంద్రానికి చెందిన జిఎంఆర్ కాలనీ వెల్ఫేర్ సొసైటీ వారు కాలనీలో 50 ఫీట్ల రోడ్డు ఆక్రమణలకు గురవుతుందని దానిపై చర్యలు తీసుకోవాల్సిందిగా దరఖాస్తు చేశారు. కొడకండ్ల మండలం, కు చెందిన రాసాల వీరయ్య, తాను దివ్యాంగుడు నాని తనకు మోటార్ సైకిల్ ఇప్పించగలరని దరఖాస్తు చేశారు. స్టేషన్ ఘనపూర్ మండలం, తాటికొండ, గ్రామానికి చెందిన 132 సర్వే నెంబర్లు అక్రమంగా పట్టా చేసుకున్నారని అట్టి పట్టాను రద్దుచేసి తమకు న్యాయం చేయవలసిందిగా ఎదునురి కుమారస్వామి, 9 మంది సభ్యులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నారు. పాలకుర్తి మండలం శాంతాపురం గ్రామానికి చెందిన పశులాది చంద్రశేఖర్ తన భూమి జెసిఆర్ కెనాల్ నిర్మాణంలో భాగంగా పోయిందని అట్టి నష్టపరిహారం ఇప్పించ వలసిందిగా ప్రజావాణిలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సోమవారం బీసీ వెల్ఫేర్ ఒకటి, అగ్రికల్చర్ 1, ఉపాధి కల్పన ఒకటి, డిపిఓ ఒకటి, ఆర్అండ్బి ఒకటి, డిఆర్డిఓ రెండు, మునిసిపల్ రెండు, ఐసిడిఎస్ రెండు, పోలీస్ డిపార్ట్మెంట్ 2, ఎస్సి వెల్ఫేర్ 6, రెవెన్యూ శాఖకు సంబంధించినవి (29) మొత్తంగాను (47) దరఖాస్తులు




వచ్చాయని ఇట్టి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.రామిరెడ్డి, స్టేషన్ ఘనపూర్ రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మన్సూరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాత్మక విలువలు తెలుసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**హన్మకొండ మార్చి 27 ( ప్రజామంటలు) :** తెలంగాణ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రీజనల్ సైన్స్ సెంటర్ అధ్వర్యంలో " విజ్ఞాన యాత్ర " పేరుతో హైదరాబాద్ నందు గల పరిశోధన కేంద్రాలు సెంటర్ ఫర్ సెల్యులార్ మరియు మాలేక్యులర్ బయాలజీ (సీసీఎంబి), మరియు సెంటర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడిసినల్ మరియు ఏరోనాటికల్ ప్లాంట్స్ (సిమ్యాప్) ను సందర్శన యాత్ర నిర్వహించడం జరిగింది. హసన్ పర్తి, మడికొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన సుమారు 45 ఎస్సీ మరియు ఎస్టీ విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమానికి రీజనల్ సైన్స్ సెంటర్ ప్రోజెక్ట్ కో-ఆర్డినేటర్ డా. ఈర్ల రాకేష్ ముఖ్య అతిథిగా గా హాజరయ్యారు. జెండా ఊపి యాత్ర ప్రారంభించిన.. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే సైన్స్ పైన మక్కువ పెంచుకొని తరగతి గది పాఠాలతో పాటుగా ప్రయోగాత్మక విలువలు తెలుసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. గొప్ప వ్యక్తులను ప్రేరణగా తీసుకొని విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసే విధంగా సంకల్పం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస స్వామి, సైన్స్ సెంటర్ ఫీల్డ్




కోఆర్డినేటర్ సాయిని అశోక్ కుమార్, సీనియర్ ప్రోజెక్ట్ అసోసియేట్ అభినవ్ కాంబ్లీ, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 68వ సర్వసభ్య సమావేశం నిర్వహించిన ఛైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్

**ఎల్కతుర్తి మార్చి 27 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సహకార సంఘం ఆవరణలో సంఘం అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో 68 వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు రవీందర్ గౌడ్ మాట్లాడుతూ అప్పులు తీసుకున్నవారు డబ్బులు విధిగా చెల్లించాలని సంఘ



అభివృద్ధికి ప్రతిఒక్క సంఘ సభ్యులు కృషి చేయాలనీ అన్నారు గత పాలక వర్గం లో గోలి రాజేశ్వర్ రావు.కె వినయ్ కుమార్. కె నవీన్ రెడ్డి. నిధులు 1.95.11.37599 కోట్ల రైతుల సొమ్మును దుర్వినియోగం చేశారణి తెలిపారు. 15 % వడ్డీ తో వసులు చేయాలనీ డాబి ఓసిడి కరీంనగర్ గారికి డిసిఓ వరంగల్ అర్బన్ కు పాలక వర్గంలో తీర్మానించి పంపించడం జరిగింది డబ్బులు రికవరీకి శాయశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, స్థానిక సర్పంచ్ నిరంజన్ రెడ్డి, రైతు బందు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఎంపీటీసీ కొమురయ్య, డైరెక్టర్లు సూరయ్య, కృష్ణమూర్తి, రాజిరెడ్డి, సమ్మయ్య, సంధ్య, కాగితలా శ్రీనివాస్, ముప్పు మహేందర్, మండ పోచయ్య, పాలకవర్గం సభ్యులతో పాటు సంఘ సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం

**జగిత్యాల మార్చి 27 (ప్రజామంటలు):** స్థానిక కొత్త బస్టాండ్ యందు "చలివేంద్రం (ఉచిత మినరల్ వాటర్ పంపిణీ)" ప్రారంభించారు. చలివేంద్రాన్ని సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మరియు ఆర్ టీ సి డిపో మేనేజర్ వెంకట నర్సప్ప సంయుక్తంగా ప్రారంభించారు. వారి చేతుల మీదుగా కొంత మంది ప్రయాణీకులకు మరియు ఆర్ టీ సి స్టాఫ్ కి చల్లని మినరల్ వాటర్ అందించారు. సత్యసాయి సంస్థ ద్వారా సామాన్య ప్రజల



దాహాన్ని తీర్చే ఇంతటి చక్కని సేవా కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమ నిర్వాహకులైన సత్యసాయి సంస్థ సభ్యులను డిపో మేనేజర్ అభినందించడం జరిగింది. సంస్థ కన్వీనర్ బట్టు రాజేందర్ మాట్లాడుతూలి భక్తులందరి సహకారంతో ఈ రోజు నుండి 2 నెలల పాటు ఈ వేసవి కాలానికి ప్రతిరోజు ఉచితంగా మినరల్ వాటర్ అందించడం జరుగుతుందని, ప్రయాణికులు మరియు ఇతరులు మినరల్ వాటర్ బాటిల్ ఒక్కొక్కటి 20 రూపాయలు పెట్టి బయట కొనుక్కొనే బదులు ఈ ఉచిత సేవను వినియోగించుకొని వారి దాహార్తి ని తీర్చుకోవాలని తెలిపారు. ఆర్టిసి డిపో మేనేజర్ మరియు సత్యసాయి సంస్థ తరపున కన్వీనర్ బట్టు రాజేందర్, చిటుమల్ల లక్ష్మీనారాయణ, ఎర్ర సత్తయ్య, అర్వపేల్లి ఆనంద్, రాచకొండ విద్యాధర్, ఠాకూర్ నారాయణ్ సింగ్, సామ సునీల్, పిప్పరి ఆంజనేయులు, లవకుమార్ , సుధాకర్ , మల్లేశం మరియు మహిళా సభ్యులు పాల్గొనడం జరిగింది.


## జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చీటీ రామకృష్ణారావు ఏకగ్రీవం

**జగిత్యాల మార్చి 27( ప్రజా మంటలు):** జగిత్యాల బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా చీటీ రామకృష్ణారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవ ఎన్నికకు తనకు సహకరించిన న్యాయవాదులందరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలియజేశారు.



## శ్రీకనక దుర్గా అమ్మవారి ఆలయంలో చండీ హెూమం

**సికింద్రాబాద్ మార్చి 27 (ప్రజామంటలు):** బౌద్ధనగర్ లోని శ్రీ కనకదుర్గా దేవాలయంలో గత ఐదు రోజులుగా వైభవంగా సాగుతున్న వసంత పాంచరాత్రోత్సవ వేడుకలు చివరిరోజు ఆదివారంతో ముగిశాయి. అమ్మవారి సన్నిధానంలో శాస్త్రోక్తంగా చండీహెూమం, పూర్ణాహుతి, కుంకుమార్చన, నిర్వహించగా, అనంతరం శ్రీదుర్గా మల్లికార్జున స్వామి



శాంతి కళ్యాణ మహెూత్సవం ఘనంగా జరిగింది. వందలాది మంది భక్తులు ఈసందర్భంగా ఆలయాన్ని సందర్శించి, అమ్మవారి సన్నిధిలో పూజలు చేశారు. వందలాది మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ కే. ధరణీధర్ , అర్చకులు సాయిశర్మ, శ్రీనివాసశర్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. గత కొన్నేండ్లుగా ప్రతి ఏడాది ఉగాది పర్వదినం నుంచి ఐదు రోజుల పాటు పంచమి తిథి వరకు వసంత పాంచరాత్రోత్సవాలు జరపడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ ఛైర్మన్ ధరణీధర్ పేర్కొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com